WWW.KALAMNIGHA.COM

కలం నిఘా
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : ఆదివారం, 28 జూలై 2024

సంపుటి: 14, సంచిక: 114, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఎస్పీలకు పదోన్నతులు

**ఉత్తర్వులు ఇచ్చిన ప్రత్యేక కార్యదర్శి రవిగుప్తా**



**హైదరాబాద్ జూలై 27(నిఘా న్యూస్):** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పనిచేస్తున్న డీఎస్పీలకు అడిషనల్ ఎస్పీలు గా పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. సీఐడీ విభాగంలో డీఎస్పీలుగా పనిచేస్తున్న కె శంకర్, డి. ఉపేంద్రా రెడ్డి, విజిలెన్స్ మిగతా2లో..

## లోయలో పడ్డ బస్సు ఎనిమిది మంది మృతి



02

# హరీశ్ నోరు తెరిస్తే... అబద్దాల ప్రవాహం

**అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్‌రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు**

- పదేళ్లలలో బిఆర్ఎస్ దోపిడీ చేయని రంగంలేదు
- చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు
- గొర్రెల స్కాం కేసీఆర్ కిట్లు బతుకమ్మ చీరల్లో కుంభకోణం
- 20లక్షల కోట్లకు పైగా ఖర్చుపెట్టినా
- పాలమూరు ప్రాజెక్టులు పూర్తి కాలేదు
- అబద్ధాలతో సభను ఇంకా తప్పుదోవ పట్టించలేరు
- అసెంబ్లీతో ఘాటుగా సమాధానం ఇచ్చిన సిఎం రేవంత్

**లక్షల కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను ఏడు వేల కోట్లకు అమ్మారు**

**అన్ని రంగాలనూ దోపిడీ చేసిన కేసీఆర్**



**హైదరాబాద్ జూలై 27(నిఘా న్యూస్):** అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చి సందర్భంగా హరీష్ రావు వ్యాఖ్యలకు సిఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత బిఆర్ఎస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్ఎస్ అన్ని రంగాల్లో అవినీతి చేసిందని అసెంబ్లీలో మండిపడ్డారు. గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, ఆఖరుకు ఆడ బిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనే స్కాం చేశారని విమర్శించారు. ఇంత జరిగినా సభలో మాజీ మంత్రి హరీశ్ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇలా తప్పుడు లెక్కలు చెప్తేనే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండుసున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కొల్లగొట్టి చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి..సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్‌రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు. భారాస హయాంలో రూ.లక్షల కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. పదేళ్లలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కేసీఆర్ పాలనలో రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకున్నారు. బతుకమ్మ చీరలు అని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్క తీసుకువచ్చి పంపిణీ చేశారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్ నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిండు సభలో అబద్దాలు మాట్లాడితే సహించమోన్నారు. మోటార్లకు విరీటర్లు పెడుతామని 2017లో అప్పటి ప్రభుత్వం ఒప్పుకుంది నిజం కాదా..అని ప్రశ్నించారు. ఆధారాలతో సహా డాక్యుమెంట్లను హరీశ్ కు ఇస్తున్నామని చెప్పారు. అబద్దాలను రికార్డ్‌ల నుంచి తొలగించకుంటే కొత్త సభ్యులు నిజమనుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని మండి పడ్డారు. సభలో సభ్యులు తప్పు మాట్లాడితే సరిదిద్దాల్సిన బాధ్యత సభానాయకుడిగా తనపై ఉందన్నారు మిగతా2లో..

## నీతి ఆయోగ్ సమావేశానికి పదిమంది... ముఖ్యమంత్రుల డుమ్మా

- ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్‌పై చర్చ
- వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్
- రాష్ట్రాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం
- నీతి ఆయోగ్ తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్
- ప్రధాని మోడీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్‌లో భేటీ
- వివరాలు వెల్లడించిన సిఎఇవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం



**న్యూఢిల్లీ జూలై 27(నిఘా న్యూస్):** వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్ సాధించే దిశగా ప్రధాని మోదీ కీలక సూచనలు చేశారని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాకారం అయ్యే ప్రణాళికపై చర్చించామన్నారు. దేశంలో ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాల కల్పనపై చర్చించాం. వికసిత్ భారత్‌పై కేంద్రం రూపొందించిన డాక్యుమెంట్‌ను వివరించాం. వికసిత్ భారత్ సాధించడంలో రాష్ట్రాల సహకారం చాలా ముఖ్యం. రాష్ట్రాలు మిగతా2లో..

## మంత్రి కోమటిరెడ్డి... హాఫ్ నాలెడ్జి ఫెలో

**అసలు నాలెడ్జి లేనోడు హరీష్ రావు**

- చీల్చి చెండాడుతానన్న ఆయన ఎక్కడ
- హరీష్ రావుకు కోమటిరెడ్డి కౌంటర్



**హైదరాబాద్ జూలై 27(నిఘా న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి, మాజీ మంత్రి హరీశ్ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. కోమటిరెడ్డిని హాఫ్ నాలెడ్జ్ అని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ప్రజలకు కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. దీనిపై మిగతా2లో..

## ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొచ్చే ఓట్లు అడుగుతాం



**నాలుగేళ్లలో మెట్రోను పూర్తి చేసే బాధ్యత మాదే**

- అక్బరుద్దీన్‌ను కొండగల్‌లో గెలిపించి డిప్యూటి సిఎంను చేస్తా
- అసెంబ్లీలో రేవంత్ ఆసక్తికర ప్రకటన

**హైదరాబాద్ జూలై 27(నిఘా న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో చర్చ దుమ్మురేపేలా రసవత్తరంగా సాగింది. గత పదేళ్లలో లేని చర్చలు, మాట్లాడే అవకాశాలు కనిపించాయి. విపక్షాల విమర్శలు. ప్రభుత్వం కౌంటర్ ఇలా వాడీవేడిగా బడ్జెట్‌పై వాదోపవాదాలు కొనసాగుతున్నాయిఈ తరుణంలోనే శనివారం అసెంబ్లీలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీకి బంపర్ ఆఫర్ ఇచ్చారు. అది కూడా డిప్యూటీ సీఎం పదవితోపాటు ఏకంగా తన పక్కనే కూర్చొబెట్టు కుంటానంటూ పేర్కొన్నారు. దీనికి స్పందించిన మిగతా2లో..

## నేడు పాతబస్తీలో బోనాలు

**పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రులు**

**బోనాల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు**



**హైదరాబాద్ జూలై 27(నిఘా న్యూస్):** భాగ్యనగరంలోని పాతబస్తీ సింహవాహిని మహంకాళి బోనాల మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. జాతర సందర్భంగా లాల్ దర్వాజ ముస్తాబు అయ్యింది. పాత బస్తీలోని సింహవాహిని ఆలయంతో పాటు మరో 330 ఆలయాలను శోభాయమానంగా అలంకరించారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారికి జల్లెకడువ నిర్వహించనున్నారు. తెల్లవారు జామున 4 గంటలకు బలిహరణ, ఉదయం 5.30 గంటలకు దేవి మిగతా2లో..

## భద్రాచలం వద్ద... మూడో ప్రమాద హెచ్చరిక

**ధవళేస్వరం వద్ద ఉధృతంగా గోదావరి పరవళ్లు**



**భద్రాచలం జూలై 27(నిఘా న్యూస్):** ఎగువన కురుస్తోన్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరికి వరద ఉద్ధృతి పెరుగుతోంది. గత కొద్ది రోజులుగా తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరగడంతో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శనివారం మధ్యాహ్నానికి నీటిమట్టం 52.20 అడుగులకు చేరగా.. రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగించారు. తాజాగా మిగతా2లో..

## రాబోయే 20 ఏళ్లు... అధికారంలో మేమే ఉంటాం: భట్టి

**త్వరలోనే స్పష్టమైన విద్యుత్ పాలసీ**

**అసెంబ్లీలో డిప్యూటి సిఎం భట్టి వెల్లడి**



**హైదరాబాద్ జూలై 27(నిఘా న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాబోయే 20 ఏళ్లు కాంగ్రెస్‌అధికారంలో ఉంటుందన్నారు. దేశం గర్వించేలా గురుకులాలను ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్లు ఎస్సీ, ఎస్టీ నిధులు పక్కదారి పట్టించారన్నారు. ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. త్వరలో స్పష్టమైన విద్యుత్ పాలసీని అమలు చేస్తామన్నారు. 2035 వరకు మిగతా2లో..

## నీతి ఆయోగ్‌లో ఎపి సమస్యలపై చర్చ

**బడ్జెట్‌లో ఇచ్చినవన్నీ విభజన హామీలే**

**ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి**



**న్యూఢిల్లీ జూలై 27(నిఘా న్యూస్):** అమరావతి, పోలవరం,వెనుకబడిన జిల్లాల అభివృద్ధి వంటివన్నీ విభజన చట్టంలో ఉన్నాయని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రత్యేక హోదా ఇస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ప్రత్యేక హోదా బదులు క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌కి సహాయం చేస్తామని చెప్పారని గుర్తుచేశారు. విభజన మిగతా2లో..



## కాంగ్రెస్‌లో ఖాయంగా... బిఆర్ఎస్ విలీనం

**తెలంగాణకు కేటాయింపులు లేవనడం అసంబద్ధం**

- ఆదాయ,వ్యవయాలకు పొంతనలేని తెలంగాణ బడ్జెట్
- నీతి యాఓగ్ భేటీకి వెళ్లకపోవడం రేవంత్ తప్పు
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్ జూలై 27(నిఘా న్యూస్):** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేవన్న విమర్శల్లో నిజం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహిళలు, యువత, రైతు బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.రెండు లక్షల కోట్లు, యూత్ మిగతా2లో..

## తనపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ

**మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటన**



**వాషింగ్టన్ జూలై 27(నిఘా న్యూస్):** పెన్సిల్వేనియా ర్యాలీలో తనపై కాల్పులు జరిపిన చోటే మళ్లీ ర్యాలీ నిర్వహిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సోషల్ వీరీడియా పోస్టులో మా ప్రియమైన కోరే గౌరవార్థం ఆయనను స్మరించుకుంటూ నాపై కాల్పులు జరిగిన మిగతా2లో..

## ఎస్పీలకు పదోన్నతులు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో పనిచేస్తున్న బి. ప్రతాప్‌కుమార్, ఎ.విశ్వప్రసాద్, ఏసీబీలో డీఎస్పీలుగా పనిచేస్తున్న బి. శ్రీకృష్ణాగౌడ్, డి.కమలాకర్‌రెడ్డికి అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు కల్పిస్తూ డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అంబర్‌పేటలోని పీటీసీలో డీఎస్పీలుగా పనిచేస్తున్న జి.వెంకటేశ్వర బాబు,పిచ్చయ్య, ఇంటెలిజెన్స్‌లో పనిచేస్తున్న జె. నర్సయ్య, నిజామాబాద్‌లోని సీసీఎస్‌లో ఏసీపీగా పనిచేస్తున్న బి. కిషన్‌కు అడిషనల్ ఎస్పీలుగా ప్రమోషన్ కల్పించారు. హైదరాబాద్‌లోని టీజీపీఏలో ఉన్న ఎండీ.మాజిద్, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డీఎస్పీగా పనిచేస్తున్న జి. బస్వారెడ్డి, సైబరాబాద్ సీఐ సెల్‌లో ఏసీపీ ఉన్న కె.పుల్లయ్యకు అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు కల్పిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతులు పొందిన అధికారులంతా 15 రోజుల్లో డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని రవిగుప్తా ఆదేశించారు.

## మంత్రి కోమటిరెడ్డి... హాఫ్ నాలెడ్జి ఫెలో

(మొదటిపేజీ తరువాయి)

సీరియస్ అయిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,అసలు హరీశ్ కు నాలేడ్జే లేదని కౌంటర్ ఇచ్చారు. ఆకారాం పెరిగింది కానీ తెలివి లేదన్నారు. హరీశ్ క్షమాపణ చెప్పాలని అన్నారు. 24 గంటల కరెంట్ ఎక్కడ ఇచ్చారో హరీశ్ చెప్పాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో ఓ సబ్‌స్టేషన్ పరిశీలనకు వెళ్లి లాగ్ పరిశీలిస్తే బండారం బయటపడిరదని అన్నారు. దీంతో సబ్‌స్టేషన్లలో ఆనాటి ప్రభుత్వం లాగ్ బుక్కులను లాగేసుకుందని అన్నారు. బీఆర్‌ఎస్ నేతలు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దళితుడిని సీఎంను చేస్తానన్న కేసీఆర్ ఎందుకు చేయలేదన్నారు. డబుల్ ఇల్ల సంగతేంటని ప్రశ్నించారు. హరీశ్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. కేసీఆర్ రాలేకనే హరీశ్ ను సభకు పంపించారని చెప్పారు. సభలో ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతానన్న కేసీఆర్ సభకు రాలేదన్నారు. కేంద్ర బడ్జెట్ పై కేసీఆర్ ఎందుకు స్పందించలేదన్నారు. అబద్దాలు, గారడీలంటేనే బీఆర్‌ఎస్ అని చెప్పారు. హరీష్ రావు బ్జడెట్ పై కాకుండా రాజకీయాలు సభలో మాట్లాడుతున్నారని అన్నారు. ఉద్యమంలో కేసీఆర్ దళితున్ని సీఎం చేస్తా అన్నారు. దళితున్ని సీఎం చేయకపోతే తలనరుక్కుంటా అన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. బడ్జెట్‌పై చీల్చి చెండాడుతా అన్నారు కేసీఆర్, ఈరోజు ఏం చీల్చుతారో అని నేను అసెంబ్లీకి వచ్చాను కానీ కేసీఆర్ రాలేదన్నారు. కేసీఆర్‌కు సభకు రావాలంటే భయం అందుకే వీళ్లను పంపాడన్నారు. గతంలో హరీష్ రావు ఒక దమ్మిరీ మంత్రి అన్నారు. కేసీఆర్ సభుకు రాలేక హరీష్ రావును పంపారని అన్నారు. బీఆర్‌ఎస్ నేతలు వచ్చి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల కరెంట్ ఎక్కడిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.

## కాంగ్రెస్‌లో ఖాయంగా... బిఆర్‌ఎస్ విలీనం

(మొదటిపేజీ తరువాయి)



ఎంప్లాయిమెంట్, స్కిల్ డెవలెప్‌మెంట్ కోసం లక్షా నలభ్కైనిమిది వేల కోట్లు, మహిళల అభివృద్ధికి మూడు కోట్లు, గ్రావిరీణ అభివృద్ధి కోసం రెండు లక్షల ఆరవై ఆరువేల కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులు జరిగాయన్నారు. రాబోయే ఐదేళ్లలో 20లక్షల మంది యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బడ్జెట్‌లో స్పష్టం చేసింది. ఉన్నత విద్యను చదివే విద్యార్థులు పది లక్షల వరకు రుణసహాయాన్ని అందించనుందన్నారు. మూడు కోట్ల మహిళా బడ్జెట్లో లక్షల మంది తెలంగాణ మహిళల కు ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు. 20లక్షల వరకు గల ముద్ర రుణాలు తెలంగాణ రాష్ట్రానికి కూడా వర్తిస్థాయన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన కింద గ్రావిరీణ పట్టణ ప్రాంతాల్లో నిర్మించే మూడు కోట్ల ఇళ్లలో తెలంగాణకు లక్షల ఇళ్లు వస్తాయని ఆయన తెలిపారు.కరీంనగర్‌లో నిర్వహించిన విరీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్, కాంగ్రెస్ 6 గ్యారంటీలు గాడిద గుడ్డు అని ఎద్దేవా చేశారు. 6 గ్యారంటీలను అమలు చేయలేక కేంద్రాన్ని బద్నాం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి దుమ్మా కొట్టడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి నడుస్తున్నట్లుంది. సీఎం తీరు తెలంగాణకు పెద్ద నష్టం. భారత్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడం, కేంద్ర రాష్ట్ర సంబంధాలను బలోపేతం చేయడం నీతి ఆయోగ్ సమావేశం లక్ష్యం. ముఖ్యమంత్రికి ముఖం చెల్లకనే నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లలేదు. కాంగ్రెస్, భారాస నేతలు అవకాశవాదులు. అసెంబ్లీలో రెండు పార్టీలు కలిసే భాజపాకు వ్యతిరేకంగా తీర్మానం చేసింది నిజం కాదా? అవకాశమొస్తే కాంగ్రెస్‌లో భారాస విలీనమవడం ఖాయం అని ఎద్దేవా చేశారు. బ్రోకర్లకు కవిరీషన్లు ఇచ్చి మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అధిక వడ్డీలకు వేల కోట్లు అప్పు తెచ్చే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందని మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అధిక వడ్డీలకు అప్పు తీసుకువస్తే రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడబోతుందన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరపాల్సిందేనని చెప్పారు. కాళేశ్వరంపై ఆ రెండు పార్టీలు కలిసి డ్రామాలాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్‌పై కేంద్రాన్ని నిధులు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం.. బడ్జెట్లో ఎందుకు భారీ నిధులు కేటాయించలేదో సమాధానం చెప్పలేదని బండి సంజయ్ విమర్శించారు.

## లోయలో పడ్డ బస్సు ఎనిమిది మంది మృతి

శ్రీనగర్ జూలై 27(నిఘా న్యూస్): జమ్ముకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దక్సుం ప్రాంతంలో ఓ వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. వీళ్లలో ఐదుగురు చిన్నారులు. ఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపడుతున్నాయి. మృతుల్లో ఓ పోలీస్ కూడా ఉన్నట్టు అధికారులు వెల్లడిరచారు. అనంత్‌నాగ్ జిల్లాలోని దక్సుంలో వాహనం ఒక్కసారిగా అదుపు తప్పిందని, నేరుగా లోయలో పడిపోయిందని ప్రాథమికంగా తేల్చారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వాళ్లు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఘటనా స్థలంలోనే అందరూ చనిపోయారు. అంతకు ముందు కూడా దోడ జిల్లాలో ఈ తరహా ప్రమాదమే జరిగింది. ఓ బస్ లోయలో పడిపోయిన ఘటనలో మహిళ ప్రాణాలు కోల్పోయింది. 9 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మృతి చెందాడు. ఈ మధ్య కాలంలో ఇక్కడ వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. జులై 21వ తేదీన రాజౌరీలో రెండు వేరు వేరు ప్రమాదాల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. 8 మందితో వెళ్తున్న ట్యాక్సీ చలన్ గ్రామంలో ఓ లోయలో పడిపోయింది. అంతకు ముందు జుల్కై 13న దోడ జిల్లాలో ప్రమాదం జరిగి 25 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# హరీశ్ నోరు తెరిస్తే... అబద్ధాల ప్రవాహం

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్. ప్రతిపక్షానికి తగిన సమయం ఇచ్చామన్నారు. మంత్రి కోమటిరెడ్డి అన్నట్లు హాఫ్ నాలెడ్జ్ ..కెసిఆర్‌ది ఫుల్ నాలెడ్జ్ అంటూ చేయిచూపుతూ ఎద్దేవా చేశారు. హరీష్ రావు సభను సభ్యులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మోటార్లకు విరీటర్ల విషయంలో వాళ్లేదో కేంద్రంతో నిలబడి కొట్లాడినట్లు మాట్లాడుతున్నరు. ఇది అబద్ధం... వారి తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సభలో బుకాయించడం సరికాదు. ఈ విషయంలో రికార్డులను సవరించాల్సిన అవసరం ఉంది. విరీటర్ల విషయంలో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను సభ ముందు ప్రవేశపెడుతున్నా. ఆరు నెలల్లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద విరీటర్లు బిగిస్తామని 4 జనవరి 2017న ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంపై అధికారులు అజయ్ మిశ్రా, రఘుమా రెడ్డి, ఏ.గోపాల్ రావు సంతకం పెట్టారు. మోదీ ప్రభుత్వంతో ఆనాడు ఆరు నెలల్లోగా డిస్టిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్‌కు విరీటర్లు బిగిస్తామని కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. సభలో నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్న హరీష్ రావు.. వారి హయాంలో జరిగిన ఒప్పందాలను చదువుకుని మాట్లాడాలని సూచించారు. అబద్దాలతో హరీష్ రావు ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారన్నారు. ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే వారు నమ్మడానికి సిద్ధంగా లేరని చెప్పారు. 'ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదు.. అదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. లక్షల కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును రూ.7వేల కోట్లకే తెగనమ్మారు. గొర్రెల స్కీం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారు. గొప్ప పథకం అని చెప్పిన బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారు. ఆడబిడ్డల సెంటిమెంట్ నూ దోపిడీకి ఉపయోగించు కున్నారు. కురుమ, యాదవుల సోదరులను అమాయకులను చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారు. కాళేశ్వరం ఖర్చు విషయంలోనూ గతంలో ఒకటి చెప్పి, ఇప్పుడు రూ.94వేల కోట్లు అని చెబుతున్నారు. అని ఫైర్ అయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని భూములు అమ్మిందో లెక్కలు తీద్దామా అని సవాల్ చేశారు. 'విరీరు ఎన్ని వేల కోట్ల విలువైన భూములు అమ్మారో లెక్క తీద్దాం. అప్పుల లెక్కలు చెబుతున్నారు. కానీ అమ్ముకున్న లెక్కలు చెప్పడంలేదు. పదేళ్లయినా పాలమూరుకు చేసిందేం లేదు. 20లక్షల



కోట్లకు పైగా ఖర్చుపెట్టినా పాలమూరు ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం వీళ్లు కాదా? రంగారెడ్డి జిల్లాను ఎడారిగా మార్చారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నా, రంగారెడ్డి జిల్లాపై నిర్లక్ష్యం వహించారు. రంగారెడ్డి జిల్లా ఆస్తులు అమ్ముకున్నారు కానీ జిల్లాకు సాగు నీరు ఇవ్వలేదు. ప్రజలు బీఆరెస్ కు గుండుసున్నా ఇచ్చినా బుద్ధి మారకుండా ఇలా మాట్లాడటం సరైంది కాదని రేవంత్ సూచించారు. బీఆర్‌ఎస్ నిజాయితీ పాలన అందించి ఉంటే, బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్స్, గొర్రెల పంపిణీ పై విచారణకు సిద్ధంగా ఉన్నారో లేదో చెప్పాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఇకపోతే తెలంగాణలో లా అండ్ ఆర్డర్ దెబ్బతిందని హరీశ్ రావు అన్నారు. 8 నెలల్లో లక్షకు పైగా కేసులు నమోదయ్యాయని చెప్పారు. నిరుద్యోగ భృతికి బడ్జెట్ లో కేటాయింపులు లేవన్నారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలో మర్డర్లు, రేప్ లు జరిగాయని, లా అండ్ ఆర్డర్ ను కాపాడాలని కోరారు హరీశ్ రావు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ బాబు లేచి ఘాటుగా స్పందంచారు. పట్టపగలు పెద్దపల్లి జిల్లాలో లాయర్ దంపతులను చంపితే దిక్కు లేదని , విరీరా శాంతిభద్రతల గురించి మాట్లాడేదని అన్నారు.

## ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొచ్చే ఓట్లు అడుగుతాం

(మొదటిపేజీ తరువాయి)

అక్బరుద్దీన్ తాను ఎంఐఎం పార్టీలో సంతోషంగా ఉన్నానంటూ వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో ఏం జరిగిందో పరిశీలిస్తే అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పదేళ్లు సమయం ఇచ్చారని, తమకు నాలుగేళ్ల సమయం ఇస్తే చాంద్రాయణగుట్ట మెట్రో స్టేషన్ లో మిమ్మల్ని ఓటు అడుగుతానంటూ పేర్కొన్నారు. తాను గతంలో ఓబీసీ వ్యక్తికి టికెట్ ఇచ్చానని.. తమకు కూడా ఓబీసీలపై ప్రేమ ఉందని, ఎంఐఎం అతని గెలుపు కోసం సహకరించాలంటూ కోరారు. ఈ క్రమంలో అక్బరుద్దీన్ స్పందిస్తూ తాము ఎటువెళ్లాలంటూ ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ బీఫామ్‌పై కొడంగల్ నుంచి అక్బరుద్దీన్ పోటీ చేస్తే గెలిపించే బాధ్యతను తీసుకుంటానని సీఎం రేవంత్ అన్నారు. చీఫ్ ఎన్నికల ఏజెంట్‌గా ఉండి ఆయనను గెలిపిస్తానని తెలిపారు. అంతేకాకుండా డిప్యూటీ సీఎంగా అక్బరుద్దీన్‌ను తన పక్కనే కూర్చోబెట్టుకుంటానని చెప్పారు. అయితే, రేవంత్ వ్యాఖ్యలపై స్పందించిన అక్బరుద్దీన్ ఒవైసీ, మజ్లిస్ పార్టీలో తాను సంతోషంగా ఉన్నానని తెలిపారు. చివరి శ్వాస వరకు ఎంఐఎం పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇద్దరూ సరదాగా మాట్లాడుకోవడంతో సభలో నవ్వులు విరిశాయి.ఓ వైపు సీఎం, మరోవైపు ఎంఐఎం ఫ్లోర్ లీడర్ వ్యాఖ్యలను అందరూ ఆసక్తిగా వింటూ నవ్వుకున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ అభివృద్ధిపై మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలును తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. నగరంలో మెట్రో ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. కానీ ఆ తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం మైట్రో రైలును నిర్లక్ష్యం చేసింది. మేం హైదరాబాద్‌కు తీసుకురాగలిగాం. కానీ గత ప్రభుత్వం ఓల్డ్ సిటీకి మెట్రోను తీసుకురావడంలో పూర్తిగా విఫలమైంది. అసెంబ్లీ వేదికగా మాటిస్తున్నాను. ఈ ప్రభుత్వం గడువు ముగిసేలోగా ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొస్తాం. మెట్రోలోనే వచ్చి ఓల్డ్ సిటీలో ఓట్లు అడుగుతాం. ఒకవేళ అలా జరగని పక్షంలో వచ్చే ఎన్నికల్లో చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని కాంగ్రెస్ తరపున కొడంగల్ నుంచి ఎన్నికల్లో పోటీ చేయిస్తాం. కాంగ్రెస్ బీఫారమ్ విరీద పోటి చేయించి, అక్బరుద్దీన్ ను గెలిపించుకుంటాం. ఆపై డిప్యూటీ సీఎంగా పదవిలో కూర్చోబెడతాం' అని వ్యాఖ్యానించారు.ఇందులో ఏ సందేహం వద్దు. ఫలక్ నుమా నుంచి చాంద్రాయణ్ గుట్ట వరకు రూ.2675 కోట్లు ఖర్చు పెట్టి మెట్రో రైలు పూర్తి చేస్తాం. భూ సేకరణ ప్రక్రియ సైతం జరుగుతోంది. గౌలిగుడ బస్టాండ్ నుంచి ఫలక్ నుమ, ఫలక్ నుమ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మెట్రో రైలు తీసుకొచ్చి చూపిస్తామని' సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎంఐఎం ఎమ్మెల్యే అకర్బరుద్దీన్ కు హావిరీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల్లోనూ భారీగా చర్చ జరుగుతోంది.

## రాబోయే 20 ఏళ్లు... అధికారంలో మేమే ఉంటాం : భట్టి

(మొదటిపేజీ తరువాయి)

విద్యుత్ పాలసీని సిద్ధం చేశామని ఉపముఖ్యమంత్రి అన్నారు. వ్యవసాయానికి రూ. 72 కోట్లు కేటాయిస్తే.. దానిని బిఆర్‌ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. ఇక ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి రూ. 17 వేల 56 కోట్లు కేటాయించామన్నారు. హైదరబాద్ అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయిలు కేటాయిస్తే.. దానిని కూడా నేతలు విమర్శిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి అసెంబ్లీలో మాట్లాడుతూ అన్నారు. ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుందన్నారు. 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామన్నారు. గ్యారంటీలను అమలు చేసేందుకు మంత్రులందరూ కష్టపడి చేస్తున్నారని అసెంబ్లీలో తెలిపారు. తెలంగాణలో మొదటిసారిగా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీకి రూపకల్పన



చేశామన్నారు. రైతు భరోసాను అమలు చేసేందుకు విధి విధాలపై చర్చిస్తున్నామన్నారు. ప్రజాధనం వృథా కాకూడదనే.. రైతుల నుంచి సలహాలు తీసుకుంటున్నామన్నారు. గతంలో అనర్హులకు వేల కోట్లు రైతు బంధు ఇచ్చారన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక్క హావిరీ కూడా నెరవేర్చలేదంటే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే 65 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఉచిత బస్సు, గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నామన్నారు. మార్చి 1 నుంచే ఉచిత విద్యుత్ పథకాన్ని అమలుచేస్తున్నామన్నారు. రైతు భరోసాపై విపక్షాలు అడ్డగోలుగా విమర్శిస్తున్నాయని భట్టి అన్నారు. బడ్జెట్ లో అంకెలగారడీ ఏవిరీ లేదన్నారు, రైతు రుణమాఫీ గురించి కొందరు ఎగతాళి చేశారు.ఈ ఏడాది నుంచే రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారు. మా గ్యారంటీల సంగతి సరే.. పదేళ్లలో బిఆర్‌ఎస్ ఏంచేసిందో చెప్పాలన్నారు. మంజీరా నీళ్లు హైదరాబాద్‌కు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయన్నారు,. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి పదేళ్లు అయినట్లుగా విపక్ష నేతలు విష ప్రచారం చేస్తున్నారని భట్టి అన్నారు.

## నీతి ఆయోగ్‌లోఎపి సమస్యలపై చర్చ

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో ఆంధ్ర తెలంగాణకు తలసరి ఆదాయం రూ. 30 వేల తేడా ఉందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో విభజన కంటే ఎక్కువ అధ్వాన్నమైన పరిస్థితికి ఏపీ పడిపోయిందని అన్నారు. తలసరి ఆదాయం పడిపోయిందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ సమావేశం శనివారం నాడు జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని ఏపీకి రావాల్సిన నిధులు, కేటాయింపులపై చర్చించారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ ను కలిశారు. వీరి భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టుకు సహకరిస్తామని కేంద్ర బ్జడెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన విషయం తెలిసిందే. పోలవరం ప్రాజెక్టుకు పూర్తిగా సహకరిస్తామని కేంద్రం ప్రకటించినందుకు ఇటీవల ఏపీ క్యాబినెట్ కూడా కృతజ్ఞతలు



తెలిపింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పూర్తిస్థాయి ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను.. చంద్రబాబు కోరారు. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశం ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు విరీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఉన్నవే ఇచ్చారని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం, అమరావతి నాశనం అయిపోయింది. ఇండస్ట్రీలు పారిపోయాయి. ప్రజలు ఎన్డీఏపై నమ్మకం పెట్టుకుని ఓటు వేశారు. రాష్ట్ర విభజన వల్ల అన్యాయం జరిగింది కాబట్టి ఏపీ పునర్నిర్మాణం కోసం సహాయం అడుగుతున్నాం. రాష్ట్రానికి నష్టం జరగడానికి కాంగ్రెస్ పార్టీ కారణం. జగన్ ఐదేళ్ల పాలన చూసి ప్రజలు ఎన్డీఏకి చారిత్రాత్మక విజయాన్ని ఇచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యత మాకు ఇచ్చారు. రాష్ట్రానికి రావాల్సిన పాత బకాయిలే అడుగుతున్నాం. కొత్తగా ఇచ్చింది ఏవిరీ లేదు. కావాలని రాజకీయం చేయడం కరెక్ట్ కాదు. స్వచ్ఛ భారత్, జల జీవన మిషన్‌లో గడిచిన ఐదేళ్లలో రాష్ట్రం వెనుకబడి ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు దారి మళ్లించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలకు సమాధానం చెప్పాలి. విభజన చట్టం ప్రకారం ఏపీకి రావాల్సిన వవే వచ్చాయి. రాష్ట్రానికి ప్రత్యేకంగా ఏదో ఇచ్చారన్నట్టు కొందరు రాజకీయం చేస్తున్నారు.

## భద్రాచలం వద్ద... మూడో ప్రమాద హెచ్చరిక

(మొదటిపేజీ తరువాయి)

నీటి మట్టం 53 అడుగులకు పెరగడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ఉద్ధృతితో భద్రాచలం పరిసర ప్రాంతాలకు రవాణా స్తంభించింది. దుమ్ముగూడెం వెళ్లే రహదారిలో ప్రధాన రహదారులు నీట మునిగి రాకపోకలు బంద్ అయ్యాయి. స్థానిక ఏఎంసీ కాలనీ చుట్టుపక్కల బ్యాక్ వాటర్ చేరుకోవడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా, వరద ఉద్ధృతి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరిలో వరద ప్రవాహం పెరుగుతుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని.. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సవిరీక్షిస్తూ.. లోతట్టు గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని సూచించారు. అటు, దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదారి నీటిమట్టం 25 అడుగులు దాటింది. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు, మలుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరికి నీటిమట్టం పెరిగింది. ఈ క్రమంలో వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్లే మార్గంలో భోదాపురం, కుక్కతోగు, బల్లకట్టు వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో రహదారిపైకి నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. మరోవైపు, తెలంగాణ నయాగరాగా పేరుగాంచిన బొగత జలపాతానికి సైతం వరద పోటెత్తింది. వెంకటాపురం మండలంలో పాలెంవాగు జలాశయం నాలుగు గేట్లు ఎత్తేసి నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తోన్న వేళ చేపల వేటకు ఎవరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఎగువ ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో వరద నీరు రాజమహేంద్రవరం వైపుగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 13.75 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సముద్రంలోకి 12.72 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అటు, కోనసీమలోని గౌతమి, వశిష్ఠ, వైనతేయ నదీ పాయలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. లంక గ్రామాల్లో వరద నీరు చుట్టుముట్టడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ధవళేశ్వరం నుంచి వరద నీరు సముద్రంలోకి వదులుతుండడంతో యానాంలో ప్రవహించే గౌతవిరీ గోదావరి బాలయోగి వారధి వద్ద వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. రాజీవ్ బీచ్ పరీవాహక ప్రాంతంలో మత్స్యకారులు అప్రమత్తమయ్యారు. వారి మెకన్కెజ్డ్ బోట్లు, నావలు, వలలు కొట్టుకుపోకుండా జాగ్రత్తలు చేపట్టారు.

## తనపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి)

చోటే ర్యాలీ నిర్వహించబోతున్నాను. ర్యాలీ కోసం పెన్సిల్వేనియాలోని బట్లర్‌కు తిరిగి వెళ్తున్నాను. ఈ కార్యక్రమానికి సంబంధించిన విషయాలను త్వరలో తెలియజేస్తాను అని పేర్కొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు,

రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ పై జరిగిన హత్యాయత్నం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కాల్పుల్లో మాజీ అగ్నిమాపక సిబ్బంది కోరీ కంపెరాటోర్ ప్రాణాలు కోల్పోయారు. తన కుటుంబాన్ని కాపాడుకొనే క్రమంలో దుండగుడి తూటాకు బలయ్యాడు. తాజాగా జరిగిన బహిరంగ సభలో ట్రంప్ అతడిని గుర్తుచేసుకుంటూ ప్రత్యేకంగా నివాళులర్పించారు. కాగా మళ్లీ కోరీ గౌరవార్థం సభను నిర్వహించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

## నేడు పాతబస్తీలో బోనాలు

(మొదటిపేజీ తరువాయి)

మహాభిషేకం అనంతరం యాత్రికులను దర్శనానికి అనుమతిస్తారు. బోనాలను పురస్కరించుకుని లాల్ దర్వాజ సింహవాహిని ఆలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాలబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. మరోవైపు కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, విరీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జీమండి నల్ల పోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఇంకా చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్టీఆర్ నగర్ సరూర్ నగర్ ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. లాల్‌దర్వాజ బోనాలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 100 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచినట్లు గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పాతబస్తీ లాల్ దర్వాజ బోనాలు సందర్భంగా 2,500 మంది పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పాత బస్తీలోని ఫలక్‌నుమా, చార్మినార్, బహుదూర్‌పురా, విరీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈనెల 28, 29 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఆదివారం బోనాల ఊరేగింపు, సోమవారం ఘటాల ఊరేగింపు పాతబస్తీలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆది, సోమవారాల్లో రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు అదనపు సీపీ వెల్లడిరచారు. అక్కన్న మాదన్న దేవాలయం నుండి నయాపూల్ వరకు ఏనుగుపై ఈ భారీ ర్యాలీ తెల్లవారు జాము నుండి రాత్రి వరకు కొనసాగుతుంది. కాగా లాల్ దర్వాజ దేవాలయం, ఎంజీబీఎస్, రెత్గిల్, జేబీఎస్ వద్ద హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశారు. సమాచారం కోసం 9959226154, 9959 226160 నంబర్లలో సంప్రదించవచ్చని వెల్లడిరచారు. హిమ్మత్‌పురా నుంచి షంషీర్‌గంజ్ వైపు వెళ్లే వాహనాలను గౌలిపురా, సుధా టాకీస్ విరీదుగా మళ్లిస్తారు. చాంద్రాయణగుట్ట, ఉప్పుగూడ నుంచి నగరంలోకి వచ్చే వాహనాలను గౌలిపుర, నాగుల్చింత విరీదుగా మళ్లిస్తారు. మహబూబ్ నగర్ ఎక్స్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలను జహనుమా, గోశాల, తాడ్‌బాన్, ఖిలావత్ విరీదుగా మళ్లిస్తారు.

ఇంజిన్ బౌలి నుండి షంషీర్‌గంజ్ వైపు వచ్చే వాహనాలను మళ్లించడం జరుగుతుంది. చార్మినార్ నుంచి వచ్చే వాహనాలను హరిబౌలి వద్ద మళ్లిస్తారు. చాదర్‌ఘాట్ నుంచి వచ్చే వాహనాలను పురానా హవేలీ రోడ్డు, శివాజీ బ్రిడ్జి వద్ద మళ్లిస్తారు. మొగల్‌పురా, విరీర్‌చౌక్ నుంచి వచ్చే వాహనాలను విరీర్ కా డియారా వైపు మళ్లించనున్నారు.

## నీతి ఆయోగ్ సమావేశానికి పదిమంది... ముఖ్యమంత్రుల డుమ్మా

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేయాల్సిన ప్రణాళికలపై సూచనలు చేశాం. వైద్యరంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై విస్తృతంగా చర్చించాం అని వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రాలకు పలు కీలక సూచనలు చేశారని సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో శనివారం నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. సమావేశం అనంతరం వివరాలను నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం విరీడియాకు వెల్లడిరచారు. మమతా బెనర్జీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదనటం వాస్తవం కాదు. ప్రతి సీఎంకు మాట్లాడేందుకు ఏడు నిమిషాల సమయం ఇచ్చాం. ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. అలాగే

సైబర్ సెక్యూరిటీలో అమలు చేయాల్సిన సాంకేతిక పరిజ్ఞానంపై చర్చించాం. అభివృద్ధి విషయంలో రాష్ట్రాల ప్రణాళికలు కూడా నీతి ఆయోగ్ శ్రద్ధగా విన్నదని, కొన్ని రాష్ట్రాల సూచనలు, వారి ప్రణాళికలు చాలా బాగున్నాయని, తెలంగాణ, తమిళనాడు, కేరళ సహా పది రాష్ట్రాల నుంచి నీతి ఆయోగ్ సమావేశానికి ఎవరూ పాల్గొనలేదని సీఈవో వివరించారు. పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులతో పాటు నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశంలో పాల్గొన్నారు. జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యవహారశ్కైలి దేశరాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమవుతోంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్ నీతి ఆయోగ్ విరీటింగ్‌కు డుమ్మా కొట్టారు. ఉదయం ప్రారంభమైన 9వ పాలక మండలి భేటీలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఇక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే ఈ సమావేశానికి హాజరయ్యారు. మిగతా రాష్ట్రాల సీఎంలు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తమ రాష్ట్రాలపై వివక్ష చూపారంటూ నీతి ఆయోగ్ విరీటింగ్‌ను బాయ్‌కాట్ చేశారు. అయితే, వికసిత్ భారత్ -2047 అజెండాగా సాగుతున్న ఈ భేటీకి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న నితీశ్ కుమార్ గైర్హాజరు కావడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఈ భేటీకి బీహార్ తరఫున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరయ్యారు. బీహార్‌కు కేంద్రం ప్రత్యేక హోదా కల్పించకపోవడమే ఇందుకు కారణంగా చెప్పుకుంటున్నారు. తమ డిమాండ్‌ను తిరస్కరించడానికి నిరసనగా.. సీఎం నితీశ్ కీలక భేటీని బాయ్‌కాట్ చేసినట్లుగా తెలుస్తోంది. ఈ సమావేశంలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో బెంగాల్‌కు కేంద్ర నిధు లు నిరాకరించిన అంశాన్ని ప్రస్తావించగా తన మైక్‌ను మ్యూట్ చేసినట్లు దీదీ ఆరోపించారు. ఐదు నిమిషాలకు మించి మాట్లాడేందుకు అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే భేటీ నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు. వారికి 20 నిమిషాలు సుదీర్ఘంగా మాట్లాడే అవకాశం ఇచ్చారు. నాకు మాత్రం ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు.



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసిన తాడేపల్లి గూడెం నియోజకవర్గ శాసన సభ్యులు బొల్లి శెట్టి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు శ్రీకాళహస్తీశ్వర స్వామికి పూజలు నిర్వహించారు. వారిని ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

*-(శ్రీకాళహస్తి, జూలై 27 (నిఘా న్యూస్):*

## మల్లిబాబుకు సముచిత స్థానం కల్పించాలి



**ఇల్లందు, జూలై 27 (నిఘా న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం సహకార యూనియన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మేకల మల్లిబాబు యాదవ్ కు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక ఇల్లందు మండల కమిటీ కన్వీనర్ పుట్ట ఉపేందర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. దీనివలన బడుగు బలహీన వర్గాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని పుట్ట ఉపేందర్ యాదవ్ కోరారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు బోయిన కనకయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రశాంత్ సన్నీ మైనార్టీ నాయకులు రహీం గుర్రం వీరస్వామి శ్రీకాంత్ రామకృష్ణ నాగార్జున శంకర్ నవీన్. ప్రభాకర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ లైట్లు ప్రారంభించిన లక్ష్మీకాంత్ రెడ్డి



**నారాయణపేట, జూలై 27 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా నర్వ మండలం లంకాల గ్రామం లో ఐమాస్ లైట్లు కావాలని లంకాల గ్రామ ప్రజలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డిని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఐదు హైమాస్ లైట్ల ను దాదాపు ఐదు లక్షల విలువ గల తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డిని గ్రామ ప్రజలు అభినందించారు. అన్ని కుడలిలలో లైట్లు ప్రారంభించిన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు జి.లక్ష్మా రెడ్డి, ప్యాట వెంకట్ రెడ్డి,బ్రమ్మానంద రెడ్డి,రత్నాకర్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి, విజయ్,యది రెడ్డి, అజిత్ రెడ్డి, గ్రామస్థులు కృతజ్ఞులు తెలిపారు.

## నల్ల చెరువు వద్ద రోడ్డు ఆక్రమణల తొలగింపు



**ఉప్పల్, జూలై 27 (నిఘా న్యూస్):** ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నల్లచెరువు వరకు వరంగల్ జాతీయ రహదారి ఇరువైపులా రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న పలు ఆక్రమణలను ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం తొలగించారు. ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వెంకటరమణ, సురేష్ ఆధ్వర్యంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు తొలగించారు. రోడ్డు నాక్రమించుకొని వ్యాపారం చేయడం వల్ల అన్నిత్యం ట్రాఫిక్ కు అవాంతరాలు ఏర్పడుతున్నాయి. ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి ఉప్పల్ మున్సిపల్ అధికారుల సమన్వయంతో రోడ్డు ఆక్రమణలను తొలగించేలా చర్యలు చేపట్టారు. ఆక్రమణలు తొలగించే సమయంలో పలు పార్టీల నాయకులు అధికారులపై ఒత్తిడి వచ్చినప్పటికీ యధావిధిగా తొలగింపు కార్యక్రమాన్ని కొనసాగించారు. అయితే రోడ్డు ఆక్రమణల తొలగింపు టౌన్ ప్లానింగ్ అధికారులు తూతూ మంత్రంగానే చేశారని పలువురు ఆరోపిస్తున్నారు.

## ముత్యాలమ్మ ఆలయానికి వెండి వస్తువుల విరాళం

### మాజీ కార్పొరేటర్ కుటుంబ సభ్యులు



**అంబర్ పేట్, జూలై 27 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పుల్లా నారాయణస్వామి ఆయన కుటుంబ సభ్యులు అంబర్ పేట ముత్యాలమ్మ దేవాలయానికి వెండి పళ్ళెం ఉత్తరాయము, వెండి గిన్నెను బహుకరించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో వారు ఆలయ కమిటీ నిర్వాహకులకు వెండి పళ్ళెం ఉత్తరాయము, వెండి గిన్నెను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దేవరుప్పల నరసింహ, ఉపాధ్యక్షులు దేవరుప్పల రమేష్, దేవరుప్పల వెంకటేష్, దేవరుప్పల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి శ్రీనివాస్, అంజయ్య, నాగేందర్, కృష్ణ, వీరస్వామి, సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పది రూపాయలకే వైద్య సేవలు



- పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న
- డా.చంద్రశేఖర రావు దంపతులు

**ముస్తాబాద్, జూలై 27 (నిఘా న్యూస్):** టీఎస్పీఎస్సీ మాజీ సభ్యుడు, ప్రముఖ వైద్యులు ఎర్రవెల్లి చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో పది రూపాయలకే పేదలకు వైద్య సేవలను అందించేందుకు వైద్యులు ఎరవెల్లి అనురాధ చంద్రశేఖర్ రావు దంపతులు నిర్ణయించారు. శనివారం జన్మదిన వేడుకలను వైద్యులు ఆస్పత్రి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. మూడు జిల్లాల సరిహద్దులలోని ముస్తాబాద్ పట్టణంలో పేదలకు శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ లో ఎరవెల్లి అనురాధ చంద్రశేఖర్ రావు దంపతులు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను గత మూడు దశాబ్దాలుగా అందిస్తున్న సంగతి విధితమే. ప్రజా ప్రతినిధిగా, నాయకునిగా, వైద్యునిగా డాక్టర్ చంద్రశేఖర్ రావు అన్ని రకాల వైద్య సేవలను అందిస్తున్న తరుణంలో ఆయన ఆత్మీయులు, శ్రేయోభిలాషులు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేసి డాక్టర్ చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా రూ 10 కే కన్సల్టెన్సీ సేవలను నేటి నుంచి అందించడమే కాకుండా రక్త, మూత్ర పరీక్షలకు 50 శాతం ఫీజు తీసుకునేందుకు వైద్య దంపతులు నిర్ణయించుకున్నట్లు వారు ప్రకటించారు. నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని పది రూపాయలకే పేదలకు వైద్య సేవలను అందించడంలో ఎంతో సంతృప్తి ఉందని గతంలో కూడా పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య కార్డులను అందించామని డాక్టర్ చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. ప్రతి బుధవారం ఉచిత వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సురేందర్ రావు, తెర్లుమద్ది మాజీ సర్పంచ్ క్రిష్ణ, సత్యం, స్త్రీల వైద్య నిపుణులు స్రవంతి, రేష్మ, శ్రీకాంత్, ముక్తార్, భిక్షపతి, అశోక్, భాస్కర్, నవీన్, బాబు, వెంకటేష్, సుమాంజలి, రేఖ, రాజేశ్వరి, శిరిష, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన జ్యోతిలో బోనాల సంబరాలు

**రామంతాపూర్, జూలై 27 (నిఘా న్యూస్):** రామంతపూర్, వెంకటరెడ్డి నగర్ లోని విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హై స్కూల్ ఆవరణలో శనివారం బోనాల పండుగ సంబరాలు, శివసత్తుల ఆటలు, అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వేములకొండ సోమశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం బోనాల పండుగ, ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో ఆదిపరాశక్తి అవతారాలైన గ్రామదేవతలుగా కొలుస్తున్న శ్రీ పోచమ్మ, శ్రీ ఎల్లమ్మ, శ్రీ మైసమ్మ, తదితర దేవతామూర్తులకు బోనం సమర్పించి, ఇంటిల్లిపాదిని, పాడి పంటలను సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, ఉండే విధంగా కాపాడమని అమ్మవారికి బోనం సమర్పించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ వేములకొండ సోమశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతరాజులుగా వరుణ్, వివేక్, వాసు, ప్రశాంత్ బోనం సమర్పించిన విద్యార్థులు నవ్య శ్రీ, సాయి ప్రణతి అక్షర, సాయి మనస్విని ధనశ్రీ, అమూల్య మనస్విని, శివాని శ్రుతి, జాయ్ అలేఖ్య భవాని సాహారిక త దితరులు ఆటపాటలతో డప్పు మేళాలతో అమ్మవారికి శాఖను అప్పజెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వేములకొండ రేణుక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం



**బాలాపూర్, జూలై 27 (నిఘా న్యూస్):** మీర్పేట్ కార్పొరేషన్ 27 డివిజన్ పరిధిలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాల బదిలీలపై వెళ్తున్న ఉపాధ్యాయులకు స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, తిరుమల హిల్స్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మానం జరిగింది. బదిలీల్లో భాగంగా ప్రధానోపాధ్యాయులు గంగాధర్, సుజాత, ఆంజనేయులు, స్వరాజ్యలక్ష్మి, రమాదేవి లను శాలువాతో సత్కరించి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నూతనంగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు కాంతారావు, లక్ష్మారెడ్డి, మంజుల, శశికళ లకు కూడా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంకితభావంతో తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించి అందరి అభిమానాల మధ్యలో బదిలీపై వెళుతున్నందుకు బాధాకరంగా ఉందని, వారు చేసిన సేవలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడ్డాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అక్కి మాధవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సైదులు తిరుమల హిల్స్ కాలనీ అధ్యక్షులు రఘుశ్రీ, ప్రధాన కార్యదర్శి పాలెం నరేందర్ గౌడ్, శ్రీధర్ లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, భరత్, లోకేష్, అంగన్వాడి టీచర్ అరుణ, మానస తదితరులు పాల్గొన్నారు.

# సినారె జయంతి సందర్భంగా కవితలు కథల పోటీలు



- బదనకల్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహణ
- ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్

**ముస్తాబాద్, జూలై 27 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కథలు,కవితలు అంశాలలో పోటీలు నిర్వహించారు. జూలై 29 సోమవారం డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతి సందర్భంగా శనివారం ముందస్తుగా విద్యార్థులకు కథలు కవితలు అంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి ప్రముఖ కవి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత తెలుగు కవి, సాహితీవేత్త తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన ఎనలేని సేవలకు గాను అతనికి 1988లో విశ్వంభర కావ్యానికి ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారం లభించిందన్నారు. సినారె రాజ్యసభ సభ్యునిగా కూడా పనిచేసారు. తెలుగు చలన చిత్ర రంగంలో అతను రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయని తెలిపారు. ఆయన జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా పోటీలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సాహిత్యం క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పత్తిపాక ఫౌండేషన్,గరిపెల్లి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు రాములు నాయక్, ఉపాధ్యాయ బృందం వేణుగోపాల్ చారి, సత్యనారాయణ రావు, బాలకిషన్, అనిత, స్వరూప, ఉమారాణి, శారద, రవీందర్, రమణ, పర్శరాములు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘటాల ఊరేగింపులో పాల్గొన్న కాంగ్రెస్ నేత



**బాలాపూర్, జూలై 27 (నిఘా న్యూస్):** బాలాపూర్ గ్రామం బోనాల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి ఘటాల ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచన్న గారి లక్ష్మారెడ్డి, పీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమ్మద్ బాం వంగేటి మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు, అచన శ్రీనివాస్, వడ్డెర శ్రీకాంత్ శివకుమార్, గురువని శ్రీకాంత్ బొర్ర కాంత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట



**నారాయణపేట, జూలై 27 (నిఘా న్యూస్):** మైనారిటీ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని జిల్లా మైనారిటీ అధికారి ఎంఏ రషీద్ అన్నారు. నారాయణపేట పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల బాలుర, మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల బాలురను నారాయణపేట జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఎంఏ రషీద్ శనివారం ఆకస్మికంగా సందర్శించి పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంఏ రషీద్ పాఠశాల, కళాశాలలో తరగతులను వేర్వేరుగా పరిశీలించి విద్యకు సంబంధించి విద్యార్థుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. ముస్లింల కోసం ప్రభుత్వం పెద్దఎత్తున మైనార్టీ పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పిందని, కష్టపడి చదివి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పేరు తెచ్చిపెట్టాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఖవాజా మెహబూబ్ ఖాన్, కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ రెడ్డి, పాఠశాల, కళాశాల వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



**చిలుకానగర్, జూలై 27 (నిఘా న్యూస్):** చిలుక నగర్ డివిజన్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం విశేష కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత పేర్కొన్నారు. శనివారం ఆమె జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏ.ఈ.రాజ్ కుమార్, డి.ఈ.అఖిల్ రెడ్డిలతో కలిసి డివిజన్ లోని గుట్టపైన బ్రహ్మంగారి ఆలయం నుంచి మల్లికార్జున్ నగర్ వరకు వేస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ లో మౌలిక సదుపాయాలకు పెద్దపీటం వేస్తున్నామని,ఒక ప్రణాళిక బద్ధంగా డివిజన్ ని అభివృద్ధి చేస్తున్నామని సీవరేజ్ పైప్ లైన్లు పూర్తిచేసిన వెంటనే నూతన మంచినీళ్ల పైప్ లైన్లు వేయడం అనంతరం సిసి రోడ్లతో అన్ని వీధులను దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, సందేపల్లి శ్రీనివాస్, బాలేందర్, ఎండి షఫీ, ఎండి హనీఫ్, కుమార్ నర్సింగ్ నేత,బంటి గౌడ్, పాండు, బస్తీ వాసులు అనంతరెడ్డి, సంధ్య రాణి, విజయలక్ష్మి, రమ, ఆండాలు, లావణ్య, మున్ని కుమారి, పూజ, శ్రీనివాస్, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గోల్నాకలో అమ్మవారి ఘటం ఊరేగింపు



**గోల్నాక, జూలై 27 (నిఘా న్యూస్):** బోనాల జాతర సందర్భంగా గోల్నాక శాంతినగర్ నల్ల పోచమ్మ అమ్మవారి ఘటం ఊరేగింపుగా ఇంటింటికి వెళ్లి భక్తులకు దర్శనమిస్తోంది. నవీన్ యాదవ్ ఘటాన్ని తలపై ఎత్తుకొని గోల్నాక పరిసరాల్లోని అన్ని బస్తీలు, కాలనీల్లో ఇంటింటికి వెళ్లి భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తున్నారు. తమ ఇంటికి వచ్చిన అమ్మవారి ఘటానికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, ఒడిబియ్యం పోస్తున్నారు. ఈనెల 21వ తేదీ ఆదివారం ప్రారంభమైన ఘటం ఊరేగింపు 29వ తేదీ అమ్మవారిని సాగనంపే కార్యక్రమంతో ముగుస్తుంది. శనివారం శాంతినగర్ బస్తీకి వచ్చిన అమ్మవారి ఘటానికి ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మహేష్ కుటుంబ సభ్యులతో కలిసి స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఘటాన్ని ఎత్తుకున్న నవీన్ యాదవ్ ను ఆయన శాలువా, పూలమాలతో సత్కరించారు.

## ప్రాణాంతకంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫారం



**తూప్రాన్ జులై 27 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో వెంకటాపూర్ పిటి.లో ప్రమాదపు అంచున విద్యుత్తు ట్రాన్స్ఫారం... గ్రామస్తులు పలుమార్లు మొరపెట్టుకున్న విద్యుత్ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకునే పాపాన పోవడం లేదు దీనివలన వ్యవసాయ సంబంధిత రైతులు పంట పొలాల వద్దకు వెళ్లే క్రమంలో ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని దీనిపైన విద్యుత్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సరిచేయాలని పరిధిలోని ప్రజలు వెల్లడించారు.



అల్మాస్ గూడ వినాయక హిల్స్ లో ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా లార్డ్స్ హై స్కూల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులు తలిదండ్రులు పాల్గొన్నారు.
*–బాలాపూర్, జూలై 27 (నిఘా న్యూస్):*

## మేడ్చల్ మున్సిపాలిటీలో కుక్కల బెడద

### మున్సిపల్ చైర్మన్ కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్లు



**మేడ్చల్, జూలై 27 (నిఘా న్యూస్):** వీధి కుక్కలు ప్రజలపై దాడులు చేయకుండ చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి, కమీషనర్ నాగిరెడ్డి లకు శనివారం పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపాలిటీలో వీధి కుక్కలు విచ్చల విడిగా ఉన్నాయని ప్రజలపై వీధి కుక్కలు దాడులు చేస్తున్నాయని తెలిపారు. వీధి కుక్కలు ప్రజలపై దాడులు చేయకుండ తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డుల్లో కుక్కల బెడద ఎక్కువగ ఉందని, కుక్కల వల్ల ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చూసుకోవాలన్నారు. ఇటీవల ప్రజలపై కుక్కల దాడులు ఎక్కువ అయ్యాయని, ఇవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి, కమీషనర్ నాగిరెడ్డిని కోరామన్నారు.

## వికారాబాద్ ఆసుపత్రికి బదిలీపై వచ్చిన డాక్టర్లు

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రయ్య



**వికారాబాద్, జూలై 27 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరంలోని వివిధ ఉన్నత ప్రభుత్వ ఆసుపత్రులలో విధులు నిర్వహిస్తున్న పదిమంది ప్రొఫెసర్ డాక్టర్లు స్థానచలనం అయి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుసంధానంగా ఉన్న జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వచ్చిన వారిలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రామ సుబ్బారెడ్డి, ప్రొఫెసర్ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ పద్మ, ప్రొఫెసర్ జనరల్ సర్జన్ డాక్టర్ శ్రవణ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ పర్వేజ్ తదితర డాక్టర్లు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య మాట్లాడుతూ అందరూ అంకితభావంతో విధులు నిర్వహించి, ఆసుపత్రికి ఉన్నతమైన పేరు తేవాలని డాక్టర్లను కోరారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యం అని వెల్లడించారు.

## బోడుప్పల్ మేయర్, డిప్యూటీ మేయర్ కు సన్మానం

### బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసర్ల బీరప్ప





**బోడుప్పల్, జూలై 27 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి గౌడ్ కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపిన, బీసీ ఐక్యవేదిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మజ్జిగ బలరాం, బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసర్ల బీరప్ప, రాపోలు ఉపేందర్,బీసీ సంఘం నాయకులు, వాసూరి జంపన్న, అయిల సురేందర్, క్రాంతి కుమార్, ఏనుకపల్లి శ్రీను, తదితరులు పాల్గొని నూతన మేయర్ డిప్యూటీ మేయర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళా అనుమానాస్పద మృతి



**తూప్రాన్, జూలై 27 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గల బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన చింత లక్ష్మి శుక్రవారం రాత్రి మృతి చెందింది. అయితే గత కొన్ని సంవత్సరాల క్రితం ఈమె భర్త ఆత్మహత్య చేసుకోగా మరి కొంత కాలానికి కొడుకు అనారోగ్యంతో మృతి చెందాడు. పరిస్థితులు బాగోలేనందున కోడలు మనుమడు అత్త లక్ష్మి తూప్రాన్ లో నివాసం ఉంటున్నారు. హఠాత్తుగా లక్ష్మి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో మార్గ మధ్యలో మృతి చెందినదని తెలుపడంతో దీని పట్ల బంధువులు పలు అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### టీయూడబ్ల్యూజె ఐజేయు మండల కన్వీనర్ రూపన్ శంకర్





**గార్ల, జూలై 27 (నిఘా న్యూస్):** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై అహర్నిశలు పోరాటం చేస్తూ వాస్తవాలను నిష్పక్షపాతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం దిశగా పోరాడే వర్కింగ్ జర్నలిస్టుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టి యూ డబ్ల్యు జె ఐజేయు మండల కన్వీనర్ రూపన్ శంకర్ కో కన్వీనర్ నేలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు శనివారం గార్ల మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన గార్ల మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కల్పించి, ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలని వారి పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పించి ఉచిత విద్య అందించాలని వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు అక్రిడేషన్ తో సంబంధం లేకుండా కార్పొరేట్ ఆస్పత్రులలో ఉచితంగా వైద్యం అందించడమే కాకుండా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలనివయస్సు పైబడిన జర్న లిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని నిలిచిపోయిన రైల్వే రాయితీలు పునప్రారంభించి రైల్వే ప్రయాణ సౌకర్యం కల్పించాలని న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ రవీందర్ కు అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా టి యు డబ్ల్యు జే ఐజేయు జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్ జిల్లా కౌన్సిల్ సభ్యులు తోడేటి రాము గౌడ్ లు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని జర్నలిస్టులకు అక్రిడియేషన్ కార్డులు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని జర్నలిస్టు కుటుంబాలకు ఉచితంగా విద్య వైద్యం ప్రయాణం సౌకర్యాలు కల్పించాలని గత పాలక ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను గుర్తించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దువ్వా సతీష్ కుమార్ మాదా శ్రీకాంత్ తాళ్లూరి కొండలరావు ఎడ్ల రాజశేఖర్ పిడుగు సురేందర్ వల్లపు దాసు వెంకటేశ్వర్లు వజ్రం నాగేశ్వరరావు ఈశ్వర్ లింగం తేజావత్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం కృషి







**చిలుకానగర్, జూలై 27 (నిఘా న్యూస్):** అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులు ఆదర్శవంతంగా తీసుకోవాలని చిలుకా నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనే శ్రీకాంత్ సూచించారు. శనివారం చిలుకా నగర్ బిజైవైఎం అధ్యక్షులు డప్పు దత్తసాయి ఆధ్వర్యంలో చిల్కానగర్ లో ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి బిజెపి నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిలుకానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ ఆఖండ భారత రక్షణ రంగంలో అద్భుత విజయాలు సాధించిన శాస్త్రవేత్త మహెూన్నత వ్యక్తి జీవితాంతం దేశం కోసం తపించిన మహెూన్నతుడని కొనియాడారు. దేశభక్తులు కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి అంటూ విద్యార్థులలో స్ఫూర్తిని రగిలించి, భావి భారత నిర్మాతలు విద్యార్థులే అని పిలుపు ఇచ్చిన స్వప్నికుడు నిజాయితీకి ప్రతిరూపమని పేర్కొన్నారు. అగ్ర దేశాలు అబ్దుల్ కలాంని తమ దేశంలో పనిచేస్తే మీరు కోరినంత జీతం ఇస్తామని చెప్పితే కలాం మాత్రం కేవలం నేను భారతదేశం కోసం నా మేధస్సును భరతమాత కోసం మాత్రమే వినియోగిస్తున్నాని దేశంకోసం నేను ఏమి ఆశించకుండా పనిచేస్తున్నాని అబ్దుల్ కలాం చెప్పిన మాటలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మన చదవు, విజ్ఞానం దేశంకోసం వినియోగించాలని గోనె శ్రీకాంత్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పలుగుల యాదగిరి, భద్ర అశ్వన్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మ, పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్, నాంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో రచనా పటిమ పెంపునకు కృషి



### డా.మాడభూషి రంగచార్య, స్మారక సంఘం కన్వీనర్ లలితాదేవి

**హిమాయత్ నగర్, జూలై 27 (నిఘా న్యూస్):** పిల్లలలో సృజనాత్మక శక్తిని, భాషా ప్రయోగాభివృద్ధిని, రచన పటిమను పెంపొదించడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని డా.మాడభూషి రంగచార్య స్మారక సంఘం కన్వీనర్ లలితాదేవి సూచించారు. ఇందుకు సంఘం ఆధ్వర్యంలో గత పాతిక సం.లుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం హిమాయత్‌నగర్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఆడిటోరియంలో జంట నగరాల బడిపిల్లలకు 'కథా రచన కార్యశాల' కార్యక్రమాన్ని డా.మాడభూషి రంగచార్య స్మారక సంఘం ఆధ్వర్యంలో రచయిత్రి పైడిమర్రి గిరిజ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాఠశాల డైరెక్టర్ ప్రార్థన మణికొండ, బాలోత్సవ్ నిర్వాహకులు శాంతారావు, డా.విఆర్.శర్మ, సంగీతం చాప్లీన్, చొక్కాపు వెంకటరమణ విషయ నిపుణులుగా కథలు రాయడంలోని మెలకువలను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి.టి.సంపాదకులు డా.పత్తిపాక మోహన్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి, స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ పాల్గొని నిర్వాహకులను, పిల్లలను అభినందించారు. దాదాపు 18 పాఠశాలల నుంచి 220 విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కథలు రాయడంలోని మెలకువలను గ్రహించి అప్పటికప్పుడు తమ సృజనాత్మకతను ఉపయోగించి కథలు రాసారు. పిల్లల కథా రచయితలు డా.అమరవాది నీరజ, డా.హారిక, జె.శ్యామల పిల్లలు రాసిన కథలను వారి సందేహాలను తీర్చుతూ సరిదిద్దారు. వారి రచనలను విశ్లేషించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రకటించి వారిని అభినందించారు.

# అండాశయ వ్యాధితో మహిళలు అప్రమత్తం

### ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీజ



**తాండూరు, జూలై 27 (నిఘా న్యూస్):** మహిళల్లో వచ్చే పాలిసీస్టిక్ ఒవేరియన్ డిసీస్ (పి. సి. ఓ. డి) పాలిసిస్టిక్ అండాశయ వ్యాధి రాకుండా మహిళలు ఆరోగ్య నియమావళి పాటించాలని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీజ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి వైద్య నిపుణులు గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వివారించారు. పిసిఓడి అండాశయ వ్యాధి రావడానికి కారణాలు తెలిపారు. ఆడవారిలో హార్మోన్ల హెచ్చుతగ్గుల వలన, పురుష హార్మోన్లు అధికంగా ఉత్పత్తి కావడంతో ఈ వ్యాధి ప్రారంభమవుతుందని తెలిపారు. దీనికి ప్రధాన కారణం బయటి ఆహారం తినడం, బేకరీ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, రెస్టారెంట్లలో హెూటల్లో అధికంగా తినడం, వ్యాయామం చేయక పోవడం, ఫోన్ తీసుకొని గంటల తరబడి ఒకే స్థలంలో కూర్చోడం, కంప్యూటర్ ముందు కూర్చోవడం, నిద్ర సరి అయిన సమయంలో తగినంత నిద్ర లేకపోవడం, మధుమేహ వ్యాధి ఉన్నవారు మధుమేహ వ్యాధిని నియంత్రణలో ఉంచుకోకపోవడం, తదితర కారణాలు తెలిపారు. లక్షణాల గురించి స్పష్టంగా వివరించారు. మహిళలలో ప్రతినెలా జరిగే నెలవారీ ప్రక్రియ (పీరియడ్స్) సక్రమంగా లేకపోవడం, తలపై ఉండే జుట్టు రాలిపోవడం, ముఖంపై, చాతి భాగాన, తదితర శరీర భాగాలలో జుట్టు రావడం, ముఖంపై అధికంగా మొటిమలు రావడం, చర్మం నల్లబడడం, వివాహమైన స్త్రీలలో గర్భవతి కాకపోవడం తదితర లక్షణాల గురించి తెలిపారు. నివారణ అధిక బరువు పెరగకుండా జాగ్రత్తలు పాటించాలి, వ్యాయామం తప్పనిసరి, బయటి ఆహారాన్ని నిషేధించాలి, ఆహారంలో కొవ్వు పదార్థాలు లేకుండా చూడాలి, తీపి పదార్థలతో దూరంగా ఉండాలి, మానసిక ఒత్తిడిని తగ్గించడానికి యోగా, ధ్యానం, వ్యాయామం తప్పనిసరి, ప్రతిరోజు రాత్రి సమయనుసారంగా ఎనిమిది గంటలు నిద్రించాలి. పోషక విలువలు కలిగిన ఆహారం భుజించాలి. ఒకే స్థలంలో గంటల తరబడి కూర్చొని పనులు చేయకూడదు. వ్యాధి నిర్ధారణ, అల్ట్రాసౌండ్ స్కాన్ పరీక్ష ద్వారా వ్యాధి నిర్ధారణ, హార్మోన్ల పరీక్ష, రక్తంలోని కొలెస్ట్రాల్ శాతం, చక్కెర శాతం, థైరాయిడ్ పరీక్ష నిర్వహించి వ్యాధి నిర్ధారణను అనుసరించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. పైన సూచించిన ఆరోగ్య నియమావళి పాటిస్తే పాలిసిస్టిక్ అండాశయ వ్యాధికి గురికాకుండా ఉంటారని మహిళలకు భరోసా కల్పించారు. ఆరోగ్య నియమావళి పాటించి అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.



పిల్లలు చిన్నతనం నుండే సేవా కార్యక్రమాలు చేస్తే దాన గుణం పెరుగుతుందని రేగళ్ల అభినవ్ రెడ్డి నిరూపించారు. శనివారం అభినవ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలు ఓల్డ్ ఏజ్ హెూమ్ లలో అనాధాశ్రమంలో రోడ్లమీద బిక్షాటన చేస్తున్నటువంటి వారికి సుమారు 300 భోజనం అందించడం జరిగింది.
*–సైనిక్ పురి, జూలై 27 (నిఘా న్యూస్):*

## పెబ్బేరులో నేడు ఉచిత వైద్య శిబిరం

**పెబ్బేరు, జూలై 27 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రంలోని నసీం ప్రథమ చికిత్స కేంద్రం వద్ద అదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు డా.కేఎం భాష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరానికి కర్నూల్ కు చెందిన నడుము నొప్పి చికిత్స ప్రముఖ వైద్యులు హాజరై ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. మండల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి





**కంగ్టి, జూలై 27 (నిఘా న్యూస్):** గత వారం రోజులుగా కంగ్టి మండలంలో వాన ముసురు వదలడం లేదు. వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తడిసి ముద్దవుతున్నారు. మరో మూడు రోజులు వాన ముసురు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో కంగ్టి మండల ప్రభుత్వ వైద్యాధికారి నాగమణి ప్రజలను అప్రమతంగా ఉండాలని సూచించారు. పరిసర ప్రాంతాలలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లేదంటే నీటిలో దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అధికంగా వచ్చే ప్రమాదం ఉన్నందున రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లొద్దన్నారు. ఫంగల్ ఇన్ఫెక్షన్ల నివారణ కోసం కాచి వడబోసిన నీటినే తాగాలన్నారు. దోమలు దరిచేరకుండా దోమ నిరోధకాలు, దోమ తెరలు వాడాలని తెలిపారు, చిన్నపాటి జ్వరం వచ్చినా ఆసుప్రతికి వెళ్లి వెద్యులను సంప్రదించాలని కోరారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## హరిపాలెంలో శిక్షా సప్తాహ్ కార్యక్రమం





**అచ్యుతాపురం, జూలై 27 (నిఘా న్యూస్):** అచ్చు తాపురం మండలంలోని హరిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో శిక్షా సప్తాహ్ కార్యక్రమం నిర్వహించారు. తల్లులు విద్యార్థుల చేత పదిహేను మొక్కలు నాటించారు. పాఠశాల హెచ్ఎం రవి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పందించే హృదయం సంస్థ గౌరవ అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రుణమాఫీని రెన్యూవల్ చేసుకోవాలి

### యూనియన్ బ్యాంకు మేనేజర్ రాకేష్ విజ్ఞప్తి



**సిద్దిపేట, జూలై 27 (నిఘా న్యూస్):** ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో లబ్ధిదారులు బ్యాంకుల్లో రెన్యూవల్ చేసుకోవాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ రాకేష్ తెలిపారు. రైతు రుణమాఫీ సందర్భంగా యూనియన్ బ్యాంక్ చిన్నకోడూరు శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం పెద్దకోడూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద క్యాంపు నిర్వహించారు. లక్షలోపు రుణమాఫీ అయిన రైతులు ఆధార్ కార్డు, 1 బి, పట్టాదారు. పాస్ పుస్తకం తీసుకొని బ్యాంకుకు వచ్చి రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. రైతులు రెన్యూవల్ చేసుకున్న అనంతరం కొత్త రుణాలు ఇవ్వడం జరుగుతుందని, యూనియన్ బ్యాంకు పరిధిలోని చిన్నకోడూరు మండల రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూనియన్ బ్యాంకు పరిధి మండలంలోని ప్రతి గ్రామంలో రైతు రుణమాఫీ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ సృజన కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రత్యక్ష,బాల్ రాజు, రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించే మేధావి కలాం: ఎస్ఐ సంధ్య



**మధిర, జూలై 27 (నిఘా న్యూస్):** ప్రపంచం గర్వించే మేధావి ఏపీజే అబ్దుల్ కలాం అని మధిర టౌన్ ఎస్ఐ సంధ్య అన్నారు. కలాం వర్ధంతి సందర్భంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, పోలీస్ సిబ్బందితో కలిసి శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను ఎస్ ఐ సంధ్య ట్రాక్టర్(డోజర్)తో తానే స్వయంగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ, అబ్దుల్ కలాం నిరుపేద కుటుంబంలో జన్మించి స్వశక్తితో ఎదిగి అణు శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా సేవలు అందించి దేశానికి కీర్తి ప్రతిష్ఠలు పెంచారన్నారు. అలాగే మీరంతా ఈ విద్యార్థి దశ నుంచే సేవాభావం క్రమశిక్షణ సమాజంపై అవగాహన పెంచుకొని ఉన్నత స్థాయికి చేరాలన్నారు.

## ఎమ్మెల్యే కృషితో సామాజిక ఆరోగ్య కేంద్రం

### సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**తాండూరు, జూలై 27 (నిఘా న్యూస్):** ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి కృషితో బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చడం జరిగిందని సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా రూపాంతరం చెందిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డికి, వైద్య శాఖ ఉన్నత అధికారులకు మండల ప్రజల తరఫునుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి మారుమూల మండలమైన బషీరాబాద్ మండల ప్రజలకు అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, ఆయుష్ వైద్యులు సురేష్ కుమార్, ఆసుపత్రి వైద్య సిబ్బంది ఉన్నారు.

## గోల్నాకలో బోనాల ఏర్పాట్లు పూర్తి



**గోల్నాక, జూలై 27 (నిఘా న్యూస్):** గోల్నాక శాంతినగర్ నల్ల పోచమ్మ దేవాలయంలో ఆది సోమ రెండు రోజులపాటు జరిగే బోనాల జాతరకు సర్వం సిద్ధమైంది. శాంతి నవయువక సంఘం అధ్యక్షుడు సాతువాయి భద్రయ్య, ఉపాధ్యక్షుడు భూపతి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మహేష్, కార్యనిర్వాహక కార్యదర్శి రంగుల వేణు, కోశాధికారి మాగి రాజేష్, సంయుక్త కార్యదర్శి ఏదుల్ల సత్యనారాయణ, రెడపాక రాము, రెడ్డపాక కన్నల ఆధ్వర్యంలో బోనాల జాతరకు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తులు అమ్మవారికి బోనాలను సమర్పిస్తారు. రెండవ రోజు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు దేవాలయ ప్రాంగణంలో అమ్మవారి కళ్యాణం, సాయంత్రం నాలుగు గంటలకు ఏర్పుల విజయ్ కుమార్ చే భవిష్యవాణి (రంగం) కార్యక్రమం ఉంటుంది. అనంతరం పోతరాజు ఒగ్గు కిరణ్ ఊరేగింపుగా వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. సాయంత్రం 6 గంటలకు బలిగంప, రాత్రి 9 గంటలకు అమ్మవారిని సాగనంపే కార్యక్రమం ఉంటుంది. ఈ సందర్భంగా బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలక్కుండా శాంతి నవయుగ సంఘం ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**శ్రీరంగపట్నం, జూలై 27 (నిఘా న్యూస్):** ఇటీవల కురిసిన అధిక వర్షములకు ఇళ్ళు దెబ్బతిన్న బాధితులకు శ్రీరంగపట్నంలో శనివారం జిల్లా సంయుక్త కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ ఎం ఎల్ ఏ బత్తుల బల రామకృష్ణ గారు, తహశీల్దారు డి.రాజ్యలక్ష్మి గ్రామ పెద్దలు మద్దాల రమణ రెవిన్యూ అధికారి కె.రాజు, ఇతర నాయకులు నిత్యావసర వస్తువులు నష్టపోయిన కుటుంబమునకు 25 కేజీల బియ్యం ఒక లీటర్ పామ్ ఆయిల్ ఒక కేజీ కందిపప్పు ఒక కేజీ బంగాళా దుంపలు, కేజీ ఉల్లిపాయాలు చొప్పున పంపిణీ చేశారు.

# డబల్ ఇండ్ల కాలనీ సమస్యలు పరిష్కరించండి




### నగర పంచాయతీ కార్యాలయం ముందు సిపిఐ (ఎం) ధర్నా

**అచ్చంపేట, జూలై 27 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలంటూ నగర పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు కి సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.మల్లేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా అచ్చంపేట పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ రాజీవ్ నగర్ కాలనీ మహేంద్ర నగర్ ఏడవ వార్డు చిలుక శాస్త్రపు గేరిలోని సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ప్రధానంగా ఉన్న సమస్యలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో 152 ఇండ్లకు ఒక్కటే బోరు ఉంది ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్ల కలెక్షన్ ఇవ్వాలని అన్నారు. మెయిన్ రోడ్ నుండి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు బీటి రోడ్డు వేయాలి స్తంభాలన్నిటికీ బల్బులు వేయాలి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కొంత మందికి ఇల్లు ఉన్న వాళ్లకు ఇచ్చినారు అట్టివారిని విచారణ జరిపి లేని వాళ్లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏ బి సి డి ఇ ఎఫ్ ఎన్ ఓ పి క్యు ఎం ఎన్ బ్లాకులలో ఉన్న ఇండ్లకు లెట్రిన్ కనెక్షన్ ఇవ్వాలి స్తంభాలకు బల్బులు లేక పాములు రాత్రిపూట ఇళ్ళలో సంచారం చేస్తున్నాయి. వెంటనే బల్బులు వేయాలని అన్నారు. రాజీవ్ నగర్ కాలనీలో ముళ్ళ పొదలను తొలగించాలని అన్నారు. మిషన్ భగీరథ నీళ్లను ప్రతి ఇంటికి కనెక్షన్ ఇవ్వాలని అన్నారు. చిలుక శాస్త్రపు గిరి కాలనీలో మురుగు కాలువ సమస్యను పరిష్కారం చేయాలని తెలిపారు. ఈ సమస్యలన్నీ 20 రోజులలో పరిష్కారం చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందే రిలే నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పెంటమ్మ,టి అరుణ ఆరిఫా,లింగమ్మ,షబానా, బద్దుల శాంతమ్మ, సువర్ణ, డి.లక్ష్మి, బూరం పార్వతమ్మ,ఏ అనిత,టి రాములు, కే.లక్ష్మి,పి కవిత, కృష్ణయ్య, రవీందర్ గౌడ్, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు తక్షణ సాయం అందించాలి






### మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు

**ఏలూరు, జూలై 27 (నిఘా న్యూస్):** వరద బాధితులకు పూర్తిస్థాయిలో సహాయ కార్యక్రమాలు అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. వేలేరుపాడు మండలం శివకాశీపురంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో వరద సహాయ చర్యలపై శనివారం రాష్ట్ర హోమ్ శాఖామంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడులతో కలిసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లడుతూ వరద బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సహాయ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నది ముఖ్యమంత్రి ఆశయమని, అందుకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. బాధితులకు నాణ్యమైన ఆహారం అందించాలని, వరద సహాయ కేంద్రాలలో పారిశుధ్యం, వైద్య కేంద్రాలు ఉండాలన్నారు. వరద ప్రమాదం పూర్తి తగ్గేవరకూ అధికారులు అప్రమత్తతో ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ వంట నూనె, ఐదు రకాల కాయగూరలు కేజీ చొప్పున అందించాలని, వరద పూర్తి స్థాయిలో తగ్గిన అనంతరం పునరావాస కేంద్రాల నుండి వారి ఇళ్లకు వెళ్లే ప్రజలకు కుటుంబానికి మూడు వేల రూపాయలు చొప్పున అందించాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జేసీపి ధాత్రిరెడ్డి, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, చింతమనేని ప్రభాకర్, జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు, డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ప్రభృతులు పాల్గొన్నారు.

### విదేశీ కరెన్సీ, బైక్ స్వాధీనం..

# దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్ట్




### వివరాలు వెల్లడించిన డీఎస్పీ రవీందర్ రెడ్డి

**అమీన్ పూర్, జూలై 27 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నేరస్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. డీఎస్పీ రవీందర్ రెడ్డి మీడియాతో పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో మాట్లాడారు. ఐడీఏ బొల్లారంకు చెందిన యూపీవీఎస్ విండో ఫిట్టర్ రవి, పెయింటర్ సోమశేఖర్ లు అమీన్ పూర్ లింగమయ్య కాలనీకి చెందిన విన్నకతోట లిఖిత్ పవన్ కుటుంబ సభ్యులతో కలిసి గత నెల 28న అరుణాచలం వెళ్లి తిరిగి వచ్చే సరికి ఇంట్లో దొంగతనం జరిగింది. బీరువాలోని బంగారం, వెండి దొంగలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అమీన్ పూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టి రవి, సోమశేఖర్ లను అరెస్ట్ చేశారు. బొల్లారం, అమీన్ పూర్, దుండిగల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడు దొంగతనాలకు పాల్పడినట్లు డీఎస్పీ వెల్లడించారు. వీరి వద్ద నుంచి పది తులాల బంగారం, విదేశీ కరెన్సీ, బైక్ రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి, అమీన్ పూర్ సీఐ సదా నాగరాజు, క్రైమ్ సీఐ వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# నాయక పోడు కులాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- చట్టసభలో న్యాయమైన కోరికలు నెరవేర్చాలి
- రాష్ట్ర అధ్యక్షుడు బుచ్చయ్య



**డోర్నకల్, జూలై 27 (నిఘా న్యూస్):** ప్రజా పాలన ప్రజా సంక్షేమ లక్ష్యంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసి నాయకపోడు కులాన్ని చట్ట సవరణ చేసి సమస్యలు పరిష్కరించాలని, నాయక పోడు సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పసుల బుచ్చయ్య ఆధ్వర్యంలో సంఘ సభ్యులతో కలిసి శనివారం హైదరాబాద్ బంజారాహిల్స్ మినిస్టర్ కోటర్స్ లో రెవెన్యూ గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. పంచాయతీ రాజ్. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూర్య. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ సెక్రటరీ దశరథంకు ఆదివాసి నాయక పోడు కుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బుచ్చయ్య మాట్లాడుతూ నాయక పోడు తెగకు ప్రత్యేక సీరియల్ నెంబరు 1949 నుండి 1950లో ప్రత్యేక సీరియల్ నెంబర్7 లో నాయక పోడు ప్రత్యేకంగా ఉండేవారు తర్వాత కులాల ప్రతిపాదిక విభజన జరిగినప్పుడు 7 నెంబర్ లో ఉన్నటువంటి నాయకపోడు తెగను తీసి గోండు తెగలో కలపటం వలన నాయకపోడులకు తీరని అన్యాయం జరుగుతుంది దయవుంచి మళ్లీ యధావిధిగా సీరియల్ నెంబర్ 7 లో ఉంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభ అదేవిధంగా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ప్రభుత్వం అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలి. ప్రపంచ ఆదివాసి దినోత్సవం ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు పులి శ్రీను జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బా శ్రీను ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు భోగి వీరస్వామి పాల్గొన్నారు.



పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన మంజునాథ ఫర్టిలైజర్ షాప్ యజమాని సలెంద్ర సోమశేఖర్ అకాల మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ పాలకుర్తి రాజీవ్ చౌరస్తా లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకన్న, సంఘం గౌరవ సభ్యులు తమ్మి మధు, దొడ్డ మధు,రాపాక సంతోష్,మామిండ్ల శోభన్ బాబు,రాపాక హరీష్, గజ్జి చంద్రమౌళి, ప్రశాంత్, శివ,నజీర్,వెంకటేష్, హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

*-పాలకుర్తి, జూలై 27 (నిఘా న్యూస్):*

## రైతులకు పూర్తి న్యాయం చేసిన కాంగ్రెస్

### సింగిల్ విండో డైరెక్టర్.పెద్దింటి చంద్రయ్య



**పెబ్బేరు, జూలై 27 (నిఘా న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా రైతులకు అనుకూలమైందని కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య అన్నారు. శనివారం ఆయన కలం నిఘా విలేఖరితో మాట్లాడుతూ బడ్జెట్ తెలంగాణా ప్రజలకు అనుకూలంగా ఉన్నందుకు సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు. ఆరోగ్య శ్రీ పది లక్షలకు పెంపు, విద్య, వైద్యానికి, మహిళలకు ఎక్కువ నిధులు కేటాయించారన్నారు. ప్రజానుకూల బడ్జెట్ పై ప్రతిపక్ష బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు కావాలని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## యూరో కిడ్జీ'లో బోనాల సంబురాలు

### ఆకట్టుకున్న విద్యార్థుల పోతరాజు వేషాలు




**పటాన్ చెరు, జూలై 27 (నిఘా న్యూస్):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల సంబురాన్ని పటాన్ చెరు పట్టణంలోని యూరో కిడ్జీ పాఠశాలలో శనివారం ఘనంగా, సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు బోనాలు నెత్తిన పెట్టుకొని పురవీధులలో ప్రదర్శనగా అమ్మవారి గుడి వద్దకు చేరుకుని బోనాలను సమర్పించారు. విద్యార్థులు పోతురాజు వేషధారణలో చేతిలో చంద్రకోల పట్టుకొని బోనాలు ప్రదర్శించడం అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మహేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో బోనాల వేడుకలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వెంకట మహి మన్స్, విహాన్ రెడ్డి, అభినవ్, విక్కీ రాథోడ్, వీక్షిత్ రెడ్డి, శ్రీ వర్ధన్, రుత్విక్, సాయి, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

**అబ్దుల్లాపూర్ మెట్, జూలై 27 (నిఘా న్యూస్):** ఉరేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా, చిట్యాల మండలానికి చెందిన ఏ. స్వప్న (29), భర్త శివ అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని షాడో హాస్పిటల్ వెనకాల ఇంటి నెంబర్. 5-15 లో నివాసం ఉంటున్నారు. శనివారం సాయంత్రం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో స్వప్న నివాసముంటున్న ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ హుక్కుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని ఉస్మానియాకు తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## అబ్దుల్ కలాంకు ఆటో డ్రైవర్ల నివాళి



**అచ్చంపేట, జులై 27 (నిఘా న్యూస్):** అచ్చంపేట పట్టణంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు పూలమాలవేసి ఆ మహాత్మునికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు మహబూబ్ అలీ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ప్రతి ఒక్కరు మంచి ఉన్నత చదువులు చదివి ఏపీజే అబ్దుల్ కలాం లాగా శాస్త్రవేత్తలు కలెక్టర్లు ఇంజనీర్లు పెద్ద పెద్ద చదువులు చదవాలని అబ్దుల్ కలాం కలలుగన్న దేశం ఉండాలని ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ తో పాటు ఖాజా మియా శ్రీనివాసచారి, అఖిల్,అశోక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వల్లభ శెట్టి కుటుంబానికి కంబాల సాయం



**గోకవరం, జులై 27 (నిఘా న్యూస్):** మండలంలోని వీర్లంకపల్లి గ్రామానికి చెందిన వల్లభ శెట్టి నాగేశ్వరరావు కుమారుడు,వల్లభ శెట్టి రమేష్ డ్యూటీ పూర్తిచేసుకుని తిరిగి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు శనివారం వీర్లంకపల్లి గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జరిగిన విషయాన్ని తెలుసుకొని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంఘటన చాలా బాధాకరమన్నారు. మృతి చెందిన రమేష్ తండ్రి, భార్య, ఇద్దరు ఆడ పిల్లలతో మాట్లాడి వారిలో మనోధైర్యాన్ని నింపారు. తన వంతుగా ఆడపిల్లలకు అన్ని విధాల సహాయ, సహకారాన్ని అందిస్తానని తెలిపారు. అలాగే మృతుడు రమేష్ భార్యకు పదివేలు రూపాయిల నగదును అందజేశారు. ప్రతి నెల బియ్యం బస్తాను తన వంతు సహాయంగా అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ్ రావు శర్మ, వీర్లంకపల్లి గ్రామస్తులు లక్ష్మీ చిన్నబాబు, సుంకర రాజు, అల్లాడ రాంబాబు, అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడదపై అధికాలు స్పందించాలి



**అడ్డగూడూరు, జూలై 27 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అడ్డగుడూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ అడ్డగుడూరు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావొస్తున ఇప్పటి వరకు సర్పంచ్ లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కానీ ప్రభుత్వ స్పెషల్ ఆఫీసర్ వ్యవస్థ తీసుకొచ్చిన అధికారులు ఎప్పుడు వస్తునారో ఎప్పుడు పోతున్నారో అర్ధం కాని పరిస్థితిలో ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అదే విధంగా గ్రామాల నుంచి మండలంకి రావాలంటే లింక్ రోడ్డు సరిగ్గా లెక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అదే విధంగా గ్రామంలో శునకల(కుక్కల) బెడద ఎక్కువై ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని సమస్యల పరిష్కారం కోసం చ్యరలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు, నాయకులు రాకేష్, మంద మిట్ట, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దామలచెరువులో భారీ అగ్ని ప్రమాదం

### అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారిని ఆదుకోవాలి



**పాకాల, జూలై 27 (నిఘా న్యూస్):** పాకాల మండలం దామలచెరువు, మ్యాంగోనగర్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. 10 మండీలు ప్రమాదవశాత్తు తగలబడి భారీ ఆస్థినష్టం జరిగినట్లు తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానికులతో కలసి ద్విచక్ర వాహనంపై సంఘటనా స్థలానికి చేరుకుని అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను విచారించాలని పాకాల పోలీసులకు తెలిపారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారి వివరాలు, ఎంత నష్టపోయారనే వివరాలు తెలపాలని అధికారులను కోరారు. దామలు చెరువులో జరిగిన అగ్ని ప్రమాదం లో నష్టపోయిన వారిని ఆదుకోవాలని కలెక్టర్ ను ఎంఎల్ఏ తెలిపారు.

## ముస్తాబాద్ లో ఘనంగా బోనాల జాతర

### ప్రైవేట్ పాఠశాలల సంబరాలు



**ముస్తాబాద్, జూలై 27 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో వేరు వేరుగా అంగరంగ వైభవంగా బోనాల జాతర నిర్వహించారు. విద్యార్థులతో వేషధారణ మహిళా ఉపాధ్యాయులు బోనాలు ఎత్తుకొని డప్పులు డీజే సప్పుల మధ్య కోలాహలంగా కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు తిలకించారు గ్రామదేవతలకు మొక్కులు చెల్లించి పాడి పంటలు బాగా పండాలని ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని దేవతలను వేడుకొన్నారు. మన సంస్కృతులు సంప్రదాయాలు పెంపొందించుకోవాలని పాఠశాలల యాజమాన్యం కోరారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలతో అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ వేడుకలను మహర్షి,నవజ్యోతి రాఘవేంద్ర, శ్రీవాణి పబ్లిక్ పాఠశాలలు ఘనంగా నిర్వహించాయి.

# ప్రతి మండలంలో పునరావాస కేంద్రం





## ముంపు బారిన పడిన ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల

**రాజానగరం, జూలై 27 (నిఘా న్యూస్):** సీతానగరం మండలం బొబ్బిల్లంక ములకల్లంక మధ్య వరద ఉధృతి మరింత పెరగడం వలన గ్రామాల్లో గల ఏటి గట్లు అన్నీ కూడా వరద తాకిడికి కొట్టుకుపోవడం వలన ఇరు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా గ్రామాల్లో పంట పొలాలు పూర్తిగా నీటమునిగి తీవ్ర నష్టం వాటిల్లింది. శనివారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, సంబంధిత అధికారులతో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి ఎటువంటి నష్టం వాటిల్లకుండా యుద్ధ ప్రాతిపదికన తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా బలరామకృష్ణ మాట్లాడుతూ భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాల వివరాలను సేకరిస్తున్నామన్నారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని, ఆదేశాలు జారీ చేశారు. జల వనరుల శాఖ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఎల్లప్పుడు గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. ములకల్లంక, బొబ్బిల్లంక గ్రామాల మధ్య ఏళ్ల తరబడి సమస్యగా ఉండిపోయిన బ్రిడ్జ్ నిర్మాణ పనులనుపై ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించామన్నారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలు, అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలి



## జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి

**అడ్డగూడూరు, జూలై 27 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో జిల్లా పార్టీ పిలుపు మేరకు రాబోయే స్థానికల సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బీజేపీ మండల అధ్యక్షులు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో మన పార్టీ తరపున సర్పంచ్ ఎంపిటిసి వార్డ్ నెంబర్స్ పోటీ చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రిజర్వేషన్లలో కార్యకర్తలు పోటీ చేయాలన్నారు. మొన్న జరిగిన పార్లమెంటు ఎలక్షన్లో వచ్చిన ఓట్లను కాపాడుకుంటూ మనకు సమయం తక్కువ ఉందని ఇప్పటి నుంచే గ్రామాలలో ఇది ఎవరైతే పోటీ చేస్తారో వాళ్లకు సపోర్ట్ చేస్తూ ప్రజల్లో కి వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి కోకన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి నర్సిరెడ్డి, మండల మాజీ అధ్యక్షులు మేకల ఇమ్మానియేల్, మాజీ జిల్లా కార్యదర్శి లింగాల శ్యామసుందర్ రెడ్డి, ఓబిసి అధ్యక్షులు మరాటి కుమారస్వామి, నవీన్, బాల్నే పెద్ద బిక్షం,కుమార్, లింగాల నర్సింహ బీజేవైఎం ఉపాధ్యక్షులు బోయిని యాక స్వామి, గూడ అవిలయ్య, యాదగిరి, డాక్టర్ రమేష్, నిమ్మల యాదగిరి, పోగుల యాదగిరి, కృష్ణారెడ్డ, కేస గణేష్, బొబ్బలి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సంరక్షణపై అవగాహన సదస్సు




**గోకవరం, జులై 27 (నిఘా న్యూస్):** ప్రపంచ ప్రకృతి పరిరక్షణ రోజు సందర్భంగా ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆడిటోరియంలో ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధరావు అధ్యక్షతన ప్రకృతి పర్యావరణ వేత్త కొమిర అంకారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్లాస్టిక్ వల్ల ప్రకృతికి పశుపక్షాదులు నష్టపోతాయని వివరించి, విత్తన బంతుల ద్వారా అడవుల పెంపకం చేయడం, నిత్యం మన చుట్టుపక్కల ఉండే మొక్కల వల్ల ఉపయోగాలు రావి చెట్టు వేప చెట్టు, ఇంట్లో ఉండవలసిన మొక్కలు నల్ల ఉమ్మెత్త తులసి మొదలుకు వాటిల గురించి పశు పక్షాదులకి ప్రకృతికి మధ్య అవినాభావ సంబంధం గురించి సవివరంగా వివరించడం జరిగింది. కళాశాల చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ అంకారావు కాగ్నెన్సీలో మాస్టర్ డిగ్రీ పొందిన వ్యక్తి లాగా చాలా అద్భుతంగా విద్యార్థులకు అర్థమయ్యేటట్టు చెప్పినారని, ప్రకృతిని పరిరక్షించవలసిన బాధ్యత ఫార్మసీ విద్యార్థులకు ఎంతో ఉందని తెలియజేశారు. సెక్రటరీ నాగమణి మాట్లాడుతూ ప్రతినెల నాలుగవ శనివారం సామాజిక పరివర్తన శిక్షణ అనే కార్యక్రమంతో విద్యార్థులకు సామాజిక బాధ్యతను తెలియజేస్తున్నామని తెలిపారు. ఆదర్శ డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ పంచభూతాల వల్ల ప్రకృతికి ఇటువంటి అవినాభావ సంబంధం ఉందని మోటివేషన్ క్లాస్ ద్వారా పిల్లలకు తెలియజేశారు. డైరెక్టర్ ప్రవల్లిక మాట్లాడుతూ రెండు రోజులు జాతీయ సభలో మొదటి రోజు విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ జరిగిందని రెండవ రోజు ఈ సమావేశం జరిగిందని అన్నారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరిగా ముఖ్య అతిథి అంకారావుని ఘనంగా సత్కరించారని కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఉపాధ్యాయ బృందం కామేష్ ప్రేమ్ పైడిరాజు సంకీర్తన భార్గవి విజయ్ కుమార్ దీప్తి దీపిక రామలక్ష్మి, ఆదర్శహైస్కూల్‌హెడ్మాస్టర్ సత్యనారాయణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**అబ్దుల్లాపూర్ మెట్, జులై 27 (నిఘా న్యూస్):** ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మండల కమిటీ అధ్యక్షులు అంతటి ధనంజయ గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అబ్దుల్లాపూర్ మెట్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని వై ఎన్ ఆర్ గార్డెన్ లో ప్రధాన కార్యదర్శి గుండె రవీందర్ ఆధ్వర్యంలో అధ్యక్షులు అంతటి ధనుంజయ గౌడ్ అధ్యక్షతన ఉద్యమకారుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల హక్కుల సాధన, అభివృద్ధి కోసం చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం గుర్తింపు కార్డులు పింఛన్ వడ్డీ లేని రుణాలు ఉచిత ప్రయాణ సౌకర్యం ఆరోగ్య బీమా కార్డుల సదుపాయాలు వెంటనే ఉద్యమకారులకు కల్పించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిధులను మంజూరు చేసి ఆదుకోవాలని ఈ శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారుల అంశం చర్చించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల జంగయ్య గౌడ్, బద్దుల కృష్ణ కుమార్ యాదవ్ ఏసూరి జంగయ్య ఎండి అక్బర్ రాజు జంగయ్య లక్ష్మణ్ క్రాంతి రాములు శ్రీశైలం చిత్రం కృష్ణ, జంగం గౌడ్, వెంకటేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం పెరిగింది. దీంతో ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో ఇన్ ఫ్లో 3,43,888 క్యూసెక్కులు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ఔట్ ఫ్లో 57,300 క్యూసెక్కులు ఉన్నట్లు తెలిపారు. అటు శ్రీశైలం జలాశయానికి భారీగా చేరుకుంటున్నాయి తుంగభద్ర జలాలు. ఇవాళ మధ్యాహ్నానికి ఇన్ ఫ్లో 4 లక్షల క్యూసెక్కులకు పైగా వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పూర్తి స్దాయి నీటిమట్టం 885 అడుగులుగా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం 863.40 అడుగులు ఉన్నాయని చెప్పారు. పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు ఉన్నట్లు వివరించారు. అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం 116.9200 టీఎంసీలు అని తెలిపారు. కుడి గట్టు, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్లు వెల్లడించారు అధికారులు. ఇక అటు నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఇన్ ఫ్లో 52,199 క్యూసెక్కులు ఉన్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు ఉన్నాయి. ప్రస్తుత నీటి మట్టం 506.60 అడుగులు ఉన్నాయి.

*-శ్రీశైలం, జూలై 27 (నిఘా న్యూస్):*

## సీఎం స్టాలిన్ తో నురువి హాస్పిటల్ సంపత్ భేటీ



**తిరుపతి, జూలై 27 (నిఘా న్యూస్):** తమిళనాడు వేలూరు లోని నురువి హాస్పిటల్స్ వ్యవస్థాపకులు డాక్టర్ జీవి సంపత్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తో భేటీ అయ్యారు. ఆయన తో పాటు సంపత్ సతీమణి అనిత సంపత్ ఉన్నారు. త్వరలో జరుగనున్న తన కుమారుడి వివాహానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్టాలిన్ ఆసుపత్రి పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. సంపత్ తండ్రి, వీఐటీ చాన్స్ లర్ విశ్వనాథన్ యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. వివాహానికి తప్పక హాజరవుతానని తెలిపారు. సీఎం కు సంపత్ ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు




**వరంగల్, జూలై 27 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ లో గల శనివారం స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్ ఆధ్వర్యంలో, 80 మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉచితంగా రక్తహీనత పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ అధ్యక్షులు లయన్ శేర్ల.అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థి దశలో పిల్లలు సరియైన పౌష్టిక ఆహారం తీసుకోక పోవడం వలన అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి అన్నారు, అయితే రక్తహీనత వలన బాలికలలో అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి, దీనిని సరి చూసుకోవడం వలన ఆరోగ్యంగా, మానసికంగా దృఢంగా ఉండి ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థానాలను పొందడానికి దోహద పడుతుందని అన్నారు. కాబట్టి విద్యార్థి దశలో పిల్లలు చేపలు, మాంసకృతులు, ఆకుకూరలు మంచి ప్రోటీన్లు ఉన్న ఆహారాన్ని తీసుకున్నట్లయితే రక్తహీనత సమస్య ఉండదని చెప్పారు. రక్తహీనత పరీక్షలు డాక్టర్ లయన్ ఆకారపు రాజగోపాల్ ఫ్యామిలీ ఫిజీషియన్, వరంగల్ వారియర్ సెక్రటరీ కందికొండ. కుమారస్వామి, ట్రెజరర్ లయన్ సత్యనారాయణ లయన్ యాకుబ్ పాషా విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మంచిరేవుల చౌరస్తాలో... ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం



**రాజేంద్రనగర్, జులై 27 (నిఘా న్యూస్):** ఎస్సీ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ 2023-24లో 36,750.48 కోట్ల రూపాయలను గత ప్రభుత్వం కేటాయిస్తే రేవంత్ సర్కార్ 2024-25, రూ.33,124 కోట్లకు కుదించి రూ.3,600 కోట్లను తక్కువగా కేటాయించడం సిగ్గుచేటన్నారు, నార్సింగి మున్సిపాలిటీ ఎస్సి మోర్చా అధ్యక్షులు మద్దూరి అనిల్ కుమార్. ఈ సందర్భంగా ఎస్సీ స్పెషల్ డెవలప్మెంట్ నిధులను తక్కువ కేటాయించడాన్ని నిరసిస్తూ గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవుల కూడలి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాటాడుతూ ఎస్సి స్పెషల్ డెవలప్మెంట్ నిధులను పూర్తి స్థాయిలో కేటాయించకుండా ముఖ్యమంత్రి చిన్న చూపుచుస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వానికి మించి ఎక్కువ మొత్తంలో నిధులను కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించు కుంటారని ఎదురు చూశామని కానీ నిరాశ మిగిలించారన్నారు. నిధులకుగ్ కేటాయించకుండా రేవంత్ సర్కార్ మోసం చేయాలనీ చూస్తే రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఎస్సి మొర్చ జనరల్ సెక్రెటరీ భోగి గణేష్ కుమార్, రంగారెడ్డి జిల్లా బిసి మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి సీనియర్ నాయకులు నాగేష్ కృష్ణ శివరాజ్ నాగేష్ అరవింద్ అప్ప బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి

**పాలకుర్తి, జూలై 27 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులకు కమ్మగాని శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వారు మాట్లాడుతూ ఇది రైతు,యువ, విద్యార్థి, బహుజన వ్యతిరేక బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ తప్పితే ఏమిలేదు. వ్యవసాయ రంగానికి నామ మాత్రపు కేటాయింపులు తప్పితే పెద్దగా ఒరిగేందేమి లేదు. ప్రజలు చిరకాలంగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల పంపిణి, నిరుద్యోగులకు ఉపాధి కల్పన అలాగే విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ అంశాల ఊసేలేదు. తెలంగాణ లో మెజారిటీ ప్రజలుగా ఉన్న బిసి సంక్షేమానికి కేవలం 9200 కోట్లు కేటాయించడం శోచనీయం. రంజాన్ వేడుకలకు రూ.33 కోట్లు కేటాయించిన ప్రభుత్వం హిందువుల పండుగలకు నయాపైసా కేటాయించలేదు. ప్రధాన మంత్రి పసల్ భీమా యోజనలో రాష్ట్రం చేరడాన్ని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకంగా చెప్పుకోవడం సమంజసం కాదు. అంకురసంస్థలతో పాటు పారిశ్రామిక రంగానికి మొండిచేయి చూపిన బట్టి విక్రమార్క బడ్జెట్ ఇది సీఎం తన సొంత జిల్లాకు 4329 కోట్లు కేటాయించుకోగా స్థానిక ఎమ్మెల్యే పాలకుర్తి నియోజకవర్గనీకి నిధులు తీసుకురావడంలో విఫలం అయి అసమర్థురాలుగా మిగిలిపోయారని ఈ సందర్భంగా ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కడుదుల నిరంజన్, ప్రధాన కార్యదర్శులు, పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, మండల ఉపాధ్యక్షులు కమ్మగాని నగేష్, ఈర్ల రాజు, కార్యదర్శులు ఘనగాని రాజు, గుగ్గిళ్ళ సురేష్, బీజేవైఎం నియోజకవర్గ నాయకులు పూజారి మహేష్, ఎస్టి మూర్చ మండల అధ్యక్షులు లాకవతు రవి, బీజేవైఎం మండల అధ్యక్షులు గోనె అమరేందర్, ప్రధాన కార్యదర్శి బత్తోజు శ్రవణ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు కనకరాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ లకావత్ పవన్, పాల్గొన్నారు.





కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుమ్మా రోశయ్య ఆధ్వర్యంలో వైరా పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త పెరుగు మోహన వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలను శనివారం వైరాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి ముఖ్యఅతిథిగా హాజరై జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.

*-వైరా, జూలై 27 (నిఘా న్యూస్):*

# సేవాలాల్ సేన రాష్ట్ర సభను జయప్రదం చేయండి

## సేవలాల్ సేన మండల అధ్యక్షుడు ప్రవీణ్ నాయక్

**పాలకుర్తి, జూలై 27 (నిఘా న్యూస్):** సేవాలాల్ సేన పాలకుర్తి మండలం కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో కరపత్రాలను విడుదల చేశారు, సేవలాల్ సేన పాలకుర్తి మండల అధ్యక్షులు కునుసోతూ ప్రవీణ్ నాయక్ సేవాలాల్ విద్యార్థిని సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహన్ మాట్లాడుతూ సేవాలాల్ సేన త్రిసభ్య కమిటీ ఆదేశానుసారం ఆగస్టు 9వ తారీఖున బాబు జగ్జీవన్ రామ్ భవన్ సరూర్నగర్‌లో జరుగు ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయవలసిందిగా సేవాలాల్ సేన సైనికులకు,అనుబంధ సంఘ నాయకులకు, మేధావులకు పిలుపు ఇవ్వడం జరిగింది. బంజారా జాతి కోల్పోతున్న సంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు మరియు జాతి మనుగడతో పాటు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన పనిచేస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంపు జీ ఓ నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాలలో అమలు చేయాలనీ అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీ ఓ నెం 3 ని పునరుద్ధరించి కొనసాగించాలి. అలాగే నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామ పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని తండా అభివృద్ధి బోర్డ్ ఏర్పాటు చేయాలని పంచాయతీ పరిధిలో అన్ని శాఖల ఉద్యోగాలు గిరిజనులచే భర్తీ చేయాలని మైదాన ప్రాంత గిరిజనుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక ఎస్టి కమిషన్ ట్రైబల్ అడ్వైజర్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలను గౌరవించి మంత్రి పదవి కేటాయించి నామినేటెడ్ పదవులలో సముచిత స్థానాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కునుసోతు బిక్షపతి బానోత్ రఘునాయక్ కూనుసోతు హుస్సేన్ జాటోతు బాలాజీ ముడవత్ సోమేశ్ ముడావత్ శ్రీకాంత్ బాణోతు శ్రీధర్ ముడావత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# డీజే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడుగా వెంకట్

### ధర్మారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సన్మానం



**ధర్మపురి, జూలై 27 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం డిజెఎఫ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుండేటి సత్తయ్య ఆధ్వర్యంలో ధర్మారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శనివారం ఇటీవల డిజెఎఫ్ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులైన వెంకట్ ను ఘనంగా సన్మానించారు. డిజెఎఫ్ స్థాపించినప్పటి నుండి డీజేఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులుగా వెంకట్ జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్నారు. ఈ సందర్భంగా డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల సాదన కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. డిజెఎఫ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా ఇండ్లు,లేదా ఇంటి స్థలాలు కేటాయించడంతో పాటు ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలని అన్నారు. రానున్న రోజుల్లో డిజెఎఫ్ ను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలబెట్టడానికి అహర్నిశలు పాటుపడుతామని తెలిపారు. నన్ను రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికచేసిన జాతీయ జర్నలిస్టు నాయకులకు, రాష్ట్ర జర్నలిస్ట్ నాయకులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మారం డిజెఎఫ్ ప్రెస్ క్లబ్ మండలం అధ్యక్షులు గుండెటి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఎదుల్ల. ప్రభాకర్, ఉపాధ్యక్షులు తాళ్ల మధుకర్ గౌడ్, మూల దిలీప్ గౌడ్, కోశాధికారి బెక్కం హరికృష్ణ సహాయ కార్యదర్శి పిట్టల స్వరూపరాణి కార్యవర్గ సభ్యులు బచ్చలి నర్సయ్య, పాంచాల శ్రీధర్, దేవి రాజలింగు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి ప్రభుత్వ వైద్య అధికారిగా పనిచేసిన డాక్టర్ రవి రాథోడ్ తండ్రి భూక్య దేశ్య రాథోడ్(70) గుండెపోటుతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు పాలకుర్తి మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు, వారి వెంట కారుపోతుల వేణు పుస్కూరి, కళింగరావు, పుస్కూరి, రాజేశ్వర్ రావు, గర్వందుల మల్లేష్, దొంతిమల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

*-పాలకుర్తి, జూలై 27 (నిఘా న్యూస్):*

# శ్రీ వల్లి దేవసేన ఆడికృతిక బ్రహ్మోత్సవాలు

## నేటి నుంచి ఐదు రోజులపాటు నిర్వహణ



**చంద్రగిరి, జూలై 27 (నిఘా న్యూస్):** శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి 76వ ఆడికృతిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పూజా కార్యక్రమంలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మొదటిరోజు పూజా కార్యక్రమంలో భాగంగా అక్కగార్లు, గణపతి పూజ, హోమం కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఉట్లవారిపల్లి సమీపంలో ఆనందగిరి పై వెలసిన శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి 76వ ఆడికృతిక బ్రహ్మోత్సవాలు ఈనెల 27వ తేదీ నుండి 31 తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. అందులో భాగంగా మొదటి రోజు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పూజా కార్యక్రమంలో అక్కగార్ల పూజ, గణపతి పూజ, హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన ఆలయ కమిటీ చైర్మన్, సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా పెద్దాయన చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల పేరు మీద అర్చన చేయించారు. ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని నియోజక ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. దర్శనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు ఎమ్మెల్యే కు అందించి వేద పండితుల మంత్రోచ్చారణతో ఆశీర్వదించారు. గతంలో జరిగిన ఉత్సవాల కంటే ఈ సంవత్సరం ఉత్సవాలు వైభవంగా జరగాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రజలు భగవంతుని దర్శనం చేసుకోవాలని ఆలయ అధికారులు నూతన కమిటీ సభ్యులకు చంద్రగిరి ఎమ్మెల్యే తెలిపారు.

# సిఎంఆర్ఐటీలో గ్రాడ్యుయేషన్ డే



**మేడ్చల్, జులై 27 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి పరిధిలోని కండ్లకోయలో గల సీఎంఆర్ఐటీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డైరెక్టర్ ఎల్ టి ఐ మైండ్ ట్రీ సీతారాం వేలరి మొరటువ యూనివర్సిటీ శ్రీలంక, ఈసిఈ ప్రొఫెసర్ సుబోధ చార్లెస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ముందుగా గ్రాడ్యుయేషన్ పట్టా పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తు మొత్తం టెక్నాలజీ వైపు నడుస్తుందని, ఆ టెక్నాలజీనీ అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని తెలియజేశారు. ప్రపంచంలో ఉన్న ప్రముఖ కంపెనీలో భారతదేశ మూలాలు ఉన్న వ్యక్తులే ఉన్నారు. భవిష్యత్తును దృష్టిలో వుంచుకోని కొత్త స్టార్టప్ కంపెనీలని ప్రారంభించాలని విద్యార్థులకు సూచించారు. సీతారాం వేలరి గ్రాడ్యుయేట్స్ అయిన విద్యార్థుల చేత ప్లెడ్జ్ చేయించి గ్రాడ్యుయేట్స్ పట్టాలు అందచేయడంతో పాటు ప్లేస్మెంట్స్ లో 44 లక్షలు, 34.5 లక్షల ప్యాకేజ్ వచ్చిన విద్యార్థులను అభినందించారు. సుబోధ చార్లెస్ మాట్లాడుతూ సాఫ్టువేర్ రీసెషన్ ఉన్నపటికీ 90శాతం ప్లేస్మెంట్స్ రావడం కళాశాలకు గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమాంలో సీఎంఆర్ గ్రూప్ సెక్రెటరీ డా.గోపాల్ రెడ్డి, శ్రీశైలం రెడ్డి, సీఈఓ అభినవ్ రెడ్డి, సీఎంఆర్ఐటీ డైరెక్టర్.డా.ఎం.జంగారెడ్డి, ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు, ఇతర కళాశాలల ప్రిన్సిపాళ్లు హెచ్ఓడిలు డీన్స్ అధ్యాపకులు విద్యార్థులు పేరెంట్స్ పాల్గొన్నారు.

# ఇంటింటికి ఫీవర్ సర్వే.. టీబీ నోడల్ పర్సన్ జయప్రకాష్



**రాజోలి, జూలై 27 (నిఘా న్యూస్):** రాజోలి మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు సారథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే లు చేస్తున్నామని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఫీవర్ సర్వే లు చేస్తూ లక్షణాలు ఉన్న అనుమానితుల ను గుర్తించి వారికి రక్త పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నామని ఆయన అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి రోగులకు వైద్య సౌకర్యం అందిస్తున్నాం అని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సౌకర్యవంతంగా టీటీడీ సేవలు

- టీటీడీ అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించిన వెంకయ్య చౌదరి



**తిరుమల, జూలై 27 (నిఘా న్యూస్):** శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులతో టీటీడీ అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించడం నా అదృష్టం అని టీటీడీ కొత్త అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి అన్నారు. తిరుమల ఆలయంలో శనివారం టీటీడీ అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పారాయణ దారులు వేదశీర్వచనం చేశారు. తరువాత అదనపు ఈవోకు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తీర్థప్రసాదాలు, స్వామివారి ఫోటో, అగరబత్తులు, గో ఉత్పత్తులను అందించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, టీటీడీ అదనపు ఈవోగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచం నలుమూలల నుండి శ్రీవారి దర్శనార్థం ప్రతిరోజు వేలాదిగా విచ్చేస్తున్న భక్తులకు టీటీడీ అందిస్తున్న సేవలను మరింత సౌకర్యవంతంగా, స్నేహపూర్వకంగా అందిస్తామని చెప్పారు. టీటీడీలోని అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయ సేకరణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీవారి ఆలయ సంప్రదాయాన్ని కాపాడేందుకు, భక్తులకు అత్యంత అంకిత భావంతో సేవలందించేందుకు తగిన శక్తిని ప్రసాదించాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అంతకుముందు అదనపు ఈవో తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ శ్రీ భూ వరాహస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్, సీఈ నాగేశ్వరరావు, ఎస్ఈ2 జగదీశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఈవోలు లోకనాథం, హరీంద్రనాథ్, ప్రశాంతి, సీపీఆర్వో డాక్టర్ టీ.రవి తదితరులు పాల్గొన్నారు.

# మధిర తహశిల్దారుగా రాంబాబు



**మధిర, జులై 27 (నిఘా న్యూస్):** మధిర తహశిల్దారుగా రాంబాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు శుక్రవారం జిల్లాలోని పలువురు తహశిల్దార్లు బదిలీ కాగా మధిరకు కొనిజర్ల నుండి రాంబాబు బదిలీపై వచ్చారు.

## మాదకద్రవ్యాలకు
# యువత దూరంగా ఉండాలి

- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్
- యాంటీ డ్రగ్స్ పై 2కే రన్







**పటాన్‌చెరు, జూలై 27 (నిఘా న్యూస్):** డ్రగ్స్ నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ అన్నారు. శనివారం పటాన్ చెరు సమీపంలోని ఐఐటి చుక్కా రామయ్య, ఇష్టా విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆంటీ డ్రగ్స్, సే నో టూ డ్రగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ పాల్గొన్నారు. యాంటీ డ్రగ్స్ పై కళాశాల ఆధ్వర్యంలో 2కే న్ రన్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు, గంజాయి, మత్తు పదార్థాలకు యువత విద్యార్థులు దూరం ఉండాలని పిలుపునిచ్చారు. మారక ద్రవ్యాల ద్వారా యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలను తీసుకుంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ప్రతి కళాశాలలో, పాఠశాలల్లో మాదకద్రవ్యాలు సేవించకుండా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేసేందుకు ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా విద్యా సంస్థల యజమాన్యం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందననియమని అన్నారు. మన జీవితం మన చేతుల్లోనే ఉందని, మాదకద్రవ్యాలకు దూరం ఉందాం, మన జీవితాన్ని కాపాడుకుందాం అని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమంలో 500 మంది విద్యార్థులు, ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట, ఇష్టా విద్యా సంస్థల అకడమిక్ డీన్ ప్రేమ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ డి.రమేష్, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు వదులుతున్న నేతన్నలు

### చోద్యం చూస్తున్న ప్రభుత్వాలు




**సిరిసిల్ల, జులై 27 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో నేతన్నలు అర్ధ ఆయుషుకే పరిమితమై ఆకలి చావులు చస్తూ ఉన్న చోద్యం చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. ఒకప్పుడు సిరిసిల్ల పట్టణం అంటేనే సిరి శాలగా పేరుగాంచి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న నేతన్నలకు చిరునామాగా ఉన్న సిరిసిల్ల రాను రాను కాలక్రమేనా ఉరిషాలుగా మారి ఆత్మహత్యలకు అడ్డగా మారుతుంది. సిరిసిల్ల అంటే మరో సోలాపూర్ గా ఎందరో కళాకారులను కన్నా జిల్లాగా దేశం గర్వించదగ్గ అగ్గిపెట్టెలో ఇమిడిన చీరను నేసిన మగ్గంపై జాతీయ జెండాలని నేసినా ప్రధానమంత్రి బొమ్మను నేసినా అది సిరిసిల్ల నేతన్నలకే సాధ్యం. ఇంతటి చేనేత కళాకారులు ఉన్న సిరిసిల్ల నేతన్నలకు పాలకులు చూపిన దారి ఉరితాడేనా, ఎంతో కొంత మార్కెట్ ఉండి ఒడిదుడుకులు ఎదుర్కొంటూ సాఫీగా సాగిన నేతన్నల జీవన ప్రయాణంలో గత పది సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో బతుకమ్మ చీరలతో ఉపాధి తాత్కాలికంగా ఉపాధి చూపించిన పది సంవత్సరాలు పాలించిన శాశ్వత పరిష్కారం చూపించకపోగా ఇదివరకు ఉన్న మార్కెట్లు కాస్త పక్క రాష్ట్రాలకు తరలి వెళ్లడంతో నేతన్నలు ప్రభుత్వాల వైపు చూడడం మొదలైంది. ప్రస్తుత పరిస్థితులు చూసుకుంటే ప్రభుత్వం ఇచ్చే ఆర్డర్లపైనే బతకవలసిన పరిస్థితి దాపురించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలకు కేటాయించిన రెండు వేల కోట్ల బడ్జెట్ ను సిరిసిల్లలో ఉన్న పదివేల మంది నేత కార్మికులకు వర్కర్ టు ఓనర్ పథకం అమలు చేసినట్లయితే ఇలాంటి పరిస్థితులు వచ్చేవి కావు అలా చేయకుండా యారన్ సబ్సిడీ ఇస్తే ఎవరికి లాభం చేకూరింది. యజమానులకే తప్ప కార్మికులకు ఒరిగిందేమీ లేదు రోజువారి వేతనం తప్ప మిగిలింది. శూన్యం ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఉపాధి చూపిస్తూ వర్కర్ టు ఓనర్ పథకం అమలు చేసినట్లయితే ఆత్మహత్యలు పోయి మళ్లీ సిరిసిల్ల ను శిరీషాలగా మార్చాలని నేతన్నలు ఆశిస్తున్నారు. నేతన్నలకు ఎన్నో చేశామని గొప్పలు చెప్పుకున్నా బిఆర్ఎస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం ఒక్కటి కూడా చూపలేక పోయారు. ఇప్పుడు కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏమైనా చేస్తది అనుకుంటే బకాసురునికి బకెట్లో అన్నం పెట్టినట్టు కొంత యూనిఫామ్ ఆర్డర్లు ఇచ్చి చేతులు దులుపుకొని ములిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఉన్న కరెంటు సబ్సిడీ కాస్త ఎత్తివేశారు. ఉమ్మడి జిల్లాలకు సంబంధించి కొన్ని పరిశ్రమలలో లక్షలలో విద్యుత్ బకాయిలు ఉన్న అవన్నీ వదిలేసి బక్క చిక్కిన నేతన్నల సబ్సిడీ పైన దృష్టి సారించడం ఏమిటని నేతన్నలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఎలా ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సిరి షాలగా ఉన్న సిరిసిల్ల ఉరిసాలగా మారక ముందే నేతన్నల జీవితాలకు వెలుగు బాట వేయాలని సిరిసిల్ల నేతన్నలు వేడుకున్నారు.

# బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ అధికారులు



**ఉప్పల్, జూలై 27 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అనధికారికంగా బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. అయినా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బెల్టు షాపుల నిర్వాహకులు ఇండ్ల మధ్యలో మద్యాన్ని విక్రయిస్తుండటంతో మద్యం సేవించిన వారు దారిలో వస్తున్న యువతులు, మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా మద్యాన్ని విక్రయిస్తున్న బెల్టుషాపులు నిర్వాహకుల వల్ల మద్యానికి అలవాటు పడినవారు కుటుంబ కలహాలతో విచక్షణ కోల్పోయి ప్రాణాలు తీస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఉప్పల్లోని మహంకాళి టెంపుల్ సమీపంలో చిలుకా నగర్ గుట్టపైన రామంతపూర్ పరిధిలోని ఇందిరా నగర్ మెట్ల వీధిలో ఓ కిరాణా షాపులో నెహ్రు నగర్ బద్ది పోచమ్మ పక్కన లక్ష్మీనారాయణ కాలనీ, శ్రీనగర్ కాలనీ, శ్రీరామ కాలనీ, కేకేఆర్ కేటీఆర్ నగర్ లలో యదేచ్ఛగా బెల్టు షాపులు నడుస్తున్నాయి. బెల్ట్ షాపులు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి. పట్టించుకునే నాధుడే లేదని విచ్చలవిడిగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. మద్యం దుకాణాలు బంద్ ఉన్న సమయాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు. కొన్ని బెల్టు షాపుల మీద స్థానిక పోలీసులు, ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ నిర్వాహకుల ప్రవర్తనలో ఏ మాత్రం మార్పు రాకపోగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ దందా కొనసాగిస్తూనే ఉన్నారు. గత ఎన్నికల సమయంలో ఉప్పల్ పోలీసులు బెల్ట్ షాపులను పగడ్బందీగా మూసి వేయించినప్పటికిని తిరిగి యధావిధిగా కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేసి అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని. అలాగే బెల్టు షాపులకు విచ్చలవిడిగా మద్యాన్ని సరఫరా చేస్తున్న వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేయాలని స్థానిక ప్రజలు మహిళా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికైనాఎక్సైజ్ ఉన్నతాధికారులు, ఉప్పల్ పోలీసులు బెల్ట్ షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.



శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయంలో ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం చెంగల్వ స్వామిని శ్రీవల్లి దేవసేన ఉత్సవ మూర్తులను గజమాలతో చక్కగా అలంకరించి హంస వాహనంపై కొలువు తీర్చి మంగళ వాయిద్యాలతో మేల తాళాలతో నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్, ఆలయ టెంపుల్ ఇన్స్పెక్టర్ సూపరింటెండెంట్ నాగభూషణ్ ఆలయ సిబ్బంది రాజా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

*– శ్రీకాళహస్తి జూలై 27 (నిఘా న్యూస్):*

## వైసీపీ నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అరెస్ట్



**చంద్రగిరి, జూలై 27 (నిఘా న్యూస్):** చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు, వైసీపీ నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని పోలీసులు బెంగళూరులో అరెస్ట్ చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపై ఎన్నికల కౌంటింగ్ సమయంలో మోహిత్, ఆయన అనుచరులు దాడి చేశారు. దీంతో మోహిత్ రెడ్డి పై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి ఆయనను అదుపులోకి తీసుకున్నారు. కాగా గత ఎన్నికల్లో మోహిత్ చంద్రగిరి నుంచి వైసీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.

## రంగాపురం వద్ద...
# కనువిందు చేస్తున్న కృష్ణమ్మ





**పెబ్బేరు, జూలై 27 (నిఘా న్యూస్):** గత కొద్ది నెలల క్రితం కృష్ణానది పరివాహక ప్రాంతం నీరు లేక వెలవెల బోయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా కృష్ణా నదిలో నీటి ప్రవాహం తగ్గింది. ఇలాంటి పరిస్థితి ఎన్నడూ కనిపించలేదు. భారీ వర్షాలతో కృష్ణమ్మ ఉప్పొంగుతుంది వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జూరాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. పెబ్బేరు మండలం రంగాపురం పుష్కరఘాట్ పరివాహక కృష్ణానది జూరాల నుంచి వస్తున్న వరదనీటితో సందర్శకులను కనువిందు చేస్తూ నీటితో కృష్ణమ్మ ఉప్పొంగుతూ కనబడుతోంది. చాలా రోజుల తర్వాత కృష్ణానదిలో నీరు కనబడటంతో సందర్శకులు సంతోషం వ్యక్తం చేశారు.

## పోలీస్ సిబ్బందికి రివార్డులు



**విశాఖపట్నం, జూలై 27 (నిఘా న్యూస్):** ఈ నెలలో ఉత్తమ సేవలు అందించిన పోలీస్ కానిస్టేబుల్ నుంచి సిఐ వరకు 81 మందికి విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి రివార్డులు అందించారు. నగరంలో శనివారం నెలవారి క్రైమ్ రివ్యూ నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణా చోరీ సొత్తు రికవరీ తదితర సంఘటనల్లో వచ్చిన వారికి ప్రతిభ కనబరిచిన వారికి ప్రతినెల రివార్డులు అందజేసి వారిని ప్రోత్సహించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

## తల్లిని హత్య చేసి.. కుమారుడి ఆత్మహత్య

### కొత్తగూడెం బూడిద గడ్డ ఏరియాలో ఘటన



**కొత్తగూడెం, జులై 27 (నిఘా న్యూస్):** కొత్తగూడెంలో దారుణం చోటుచేసుకుంది. తల్లిని కిరాతకంగా కొట్టి హత్య చేసి అనంతరం తన యుడు ఉరేసుకున్న ఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బూడిద గడ్డ ఏరియాలో నివాసం ఉంటున్న తల్లి తుల్జా కుమారిని కుమారుడు వినయ్ కుమార్ కిరాతకంగా హత్యగావించి అనంతరం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రంగాపూరు పెద్ద చెరువులోకి రాని నీళ్లు

### ఇరిగేషన్ శాఖ నిర్లక్ష్యంతో మూసుకు పోయిన కాలువలు



**అచ్చంపేట, జులై 27 (నిఘా న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ముకురాల గ్రామంలోని రంగాపురు పెద్ద చెరువుకు గత రెండు సంవత్సరాల నుండి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ నీళ్లు రావడంలేదని వంగూరు మండలం రంగాపూర్ గ్రామంలోని రైతులు మరియు మత్సకారులు ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ నుండి చెరువుకు వాటర్ రావడానికి కాలువ తీయడం జరిగిందని ఆ కాల్వను అధికారులు సరిగా తవ్వకుండా గుంతలు ,మిట్టలు అలాగే వదిలేసారని రైతులు తెలిపారు.అదేవిధంగా కొంతమంది రైతులు తమ పొలాలు కాల్వ ద్వారా నీరు రావడం వల్ల జాలు పడుతున్నాయని అలాగే కాల్వకు ఇవతల అవతల ఉన్న రైతులు కాలువ మధ్యలో మట్టి పోయడం వల్ల కాల్వ పూర్తిగా మూసుకుపోయిందని రైతులు తమ బాధను వ్యక్తం చేయడం జరిగింది.ఇంతకముందు రెండు సంవత్సరాల క్రితం అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు గ్రామాల రైతులు చెరువుకు నీళ్లు రావడంలేదని అధికారులకు చెప్తే పట్టించు కోవట్లేదని తెలియజేసిన పట్టించుకునే పాపాన పోలేదని రైతులు అన్నారు.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అయినా తమ బాధలను పట్టించుకోనే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇరిగేషన్ శాఖ అధికారులను కాల్వకు మరమ్మతు చేసి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాల్వ నుండి నీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రంగాపూర్ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ చెరువు వలన వెయ్యి ఎకరాలకు సాగునీరు అందుతుందని చాలామంది రైతులు లబ్ధి పొందుతారని రైతులు తెలియజేశారు. ఇకనైనా ఇరిగేషన్ శాఖ అధికారులు అలసత్వం వహించకుండా కాలువకు మరమ్మతులు చేసి నీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

## విద్యార్థుల ఘర్షణలో డిగ్రీ విద్యార్థి మృతి



**పాల్వంచ, జులై 27(నిఘా న్యూస్):** పాల్వంచలో దారుణం జరిగింది. విద్యార్థుల మధ్య ఘర్షణ కారణంగా ఓ విద్యార్థి చనిపోయాడు. ఈ మేరకు పాల్వంచ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న అల్లూరి విష్ణు (22) అనే విద్యార్థిపై అదే కాలేజికి చెందిన ఇంటర్ స్టూడెంట్స్ మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. విష్ణు ప్రైవేట్ భాగాలపై దాడి చేయడంతో అపస్మారక స్థితిలోకి చేరగానే అతని స్నేహితులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యాధికారులు నిర్ధారించారు. సుమారు ఇరవై మంది విద్యార్థులు విష్ణుపై దాడికి పాల్పడినట్లు స్థానికులు చెబుతున్నారని పోలీసులు తెలిపారు. వారంతా మత్తులోనే విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారని అనుమానిస్తున్నారు. మృతిచెందిన విద్యార్థి స్వస్థలం పాల్వంచ మండలం యానంబైల్ గ్రామంగా గుర్తించిన పోలీసులు ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com